





# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | గురువారం | 02-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:201 | పేజీలు: 4 | వెల: రూ.1/-

























## వైసీపీ నేతలపై కేసు

టీడీపీ మహిళా ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వైసీపీ నేతలపై కేసు నమోదు చేసిన పోలీసు అధికారిని వీఆర్‌లోకి పంపడం ఇప్పుడు కడప జిల్లాలో హాట్ టాపిక్ అయింది. కడప వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రామకృష్ణ యాదవ్ తాజాగా టీడీపీ ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి ఫిర్యాదు మేరకు వైసీపీ నేతలు అంజాద్ బాషా, ఆయన సోదరుడు అహ్మద్ బాషా, పీఏ ఖాజాలపై కేసు నమోదు చేశారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక








సూర్యాపేట | గురువారం | 02-010-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:201 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## వ్యక్తిత్వ వికాసంతోనే
# దేశ నిర్మాణం

**ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ**

- వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే సంస్థ అని కొనియాడిన ప్రధాని
- 'నేను' నుంచి 'మనం' వైపు నడిపించే స్ఫూర్తిదాయక సంస్థగా అభివర్ణన
- సంఘ్ పై ఎన్నో కుట్రలు జరిగినా ఎదుర్కొని నిలబడిందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ,అక్టోబర్01,(నిజం చెపుతాం)**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) అనేది కేవలం ఒక సంస్థ కాదని, వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే ఒక మహోన్నత శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. 'నేను' అనే అహాన్ని వీడి 'మనం' అనే సామూహిక భావన వైపు నడిపించే స్ఫూర్తిదాయక ప్రయాణమే సంఘ్ అని ఆయన అభివర్ణించారు. ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో బుధవారం జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ కు ఎన్నో అనుబంధ సంస్థలు ఉన్నప్పటికీ, వాటన్నింటి లక్ష్యం ఒకటేనని, అదే 'జాతికే ప్రథమ స్థానం' అని స్పష్టం చేశారు. ఏ

## కేసీఆర్ పాలన రైతులకు
# స్వర్ణయుగం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు**

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దశాబ్దం తెలంగాణలో రైతులకు స్వర్ణయుగంగా నిలిచింది
- 2014-2023 మధ్య రైతుల ఆత్మహత్యలు 95 శాతం తగ్గాయి
- రెండు సంవత్సరాలలో కొత్త కాంగ్రెస్ పాలనలో పరిస్థితి మరింత దిగజారింది
- సుమారు 700కు పైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయి



మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పాలన దశాబ్దం తెలంగాణలో రైతులకు( స్వర్ణయుగంగా నిలిచిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కారణంగా 2014-2023 మధ్య రైతుల ఆత్మహత్యలు 95 శాతం తగ్గాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు.

**హైదరాబాద్,అక్టోబర్01,(నిజం చెపుతాం)**
ఎన్సీఆర్బీ డేటాను ఉటంకిస్తూ, రైతు బంధు, ప్రభుత్వ పంట సేకరణ, రుణమాఫీలు, కాళేశ్వరం వంటి నీటిపారుదల ప్రాజెక్టులు వ్యవసాయ కుటుంబాలకు స్థిరత్వాన్ని తీసుకురావడానికి దోహదపడ్డాయని కేటీఆర్ ప్రశంసించారు. అయితే, కేవలం రెండు సంవత్సరాలలో కొత్త కాంగ్రెస్ పాలనలోపరిస్థితి మరింత దిగజారిందని ఆరోపించారు. కానీ మళ్ళీ కాంగ్రెస్ రాగానే పరిస్థితి తారుమారైందని ఆరోపించిన కేటీఆర్ రెండేళ్లలోనే సుమారు 700కు పైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని విమర్శించారు. మళ్ళీ కేసీఆర్ రావాలి.. రైతులు చల్లగా నూరేళ్ల వర్ధిల్లాలని కేటీఆర్ ఆకాంక్షించారు. రైతు ఆత్మహత్యల తెలంగాణను కేసీఆర్ పాలన దశాబ్దం పాటు అన్నపూర్ణగా మార్చిందని హరీష్ రావు అన్నారు.



## కేంద్ర ఉద్యోగులకు
# పండుగ కానుక

- పండుగ సీజన్‌లో కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు
- 2025 జులై 1 నుంచే వర్తించనున్న కొత్త డీఏ
- మొత్తం డీఏ 55 శాతం నుంచి 58 శాతానికి పెరుగుదల

**న్యూఢిల్లీ,అక్టోబర్01,(నిజం చెపుతాం)**
పండుగల సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగులకు చెల్లించే కరవు భత్యం (డీఏ)ను మరో మూడు శాతం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిపై కేంద్ర కేబినెట్ త్వరలోనే తుది నిర్ణయం తీసుకుని, అధికారిక ప్రకటన విడుదల చేయనుంది.ఈ పెంపునకు కేబినెట్ ఆమోదముద్ర వేస్తే, మొత్తం డీఏ 55 శాతం నుంచి 58 శాతానికి చేరుకుంటుంది. ఈ ఏడాది డీఏను పెంచడం ఇది రెండోసారి కావడం గమనార్హం



## తెలంగాణలో మళ్లీ కాలేజీల
# బంద్ సైరన్

**దసరా తర్వాత కాలేజీలు తెరిచేది లేదని స్పష్టీకరణ**

**హైదరాబాద్,అక్టోబర్01,(నిజం చెపుతాం)**
తెలంగాణలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు, ప్రభుత్వానికి మధ్య ఫీజు రీయింబర్స్‌మెంట్ వివాదం మళ్లీ ముదిరింది. గతంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ, దసరా సెలవుల అనంతరం ఈ నెల 6వ తేదీ నుంచి కాలేజీలను నిరవధికంగా మూసివేయాలని యాజమాన్యాలు నిర్ణయించాయి.

## గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో
# నిలబెట్టాలి

- జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక..
- ముగ్గురు మంత్రులకు సీఎం సూచన
- నివేదికలో పేర్లతో పాటు వారి వివరాలు ఉండేలా చూడాలి
- స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకోవాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్01, (నిజం చెపుతాం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం నాడు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, నియోజకవర్గం పరిస్థితులపై చర్చించారు. కాగా,జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపికపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు సీఎం సూచించారు. నివేదికలో పేర్లతో పాటు వారి వివరాలు ఉండేలా చూడాలని చెప్పారు.గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలో నివేదిక ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇన్ ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. జడ్పీటీసీ అభ్యర్థులకు ముగ్గురు లెక్కన జాబితాలు సిద్ధం చేసి పీసీసీకి ఇవ్వాలని సీఎం ఆదేశించారు.





## విలీన మండలాల్లో వరద
# బీభత్సం

- విలీన మండలాల్లో వరద బీభత్సం.. శబరి, గోదావరి పోటు
- అల్లూరి జిల్లాను ముంచెత్తిన వరద.. భద్రాచలానికి నిలిచిన రాకపోకలు

**అమరావతి,అక్టోబర్01,(నిజం చెపుతాం)**
అల్లూరి సీతారామరాజు జిల్లాలోని విలీన మండలాలను వరదలు ముంచెత్తుతున్నాయి. గోదావరి, దాని ఉపనది శబరి ఉగ్రరూపం దాల్చడంతో ఏజెన్సీ ప్రాంతం అతలాకుతలమవుతోంది. వరదనీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో దాదాపు వంద గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయాయి. అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.గోదావరి నది నీటిమట్టం కూనవరం వద్ద 47.75 అడుగులకు చేరి ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తోంది.

# వడ్డీ రేట్లపై ఆర్బీఐ కీలక నిర్ణయం

- రెపో రేటును 5.5 శాతంగా యథాతథంగా ఉంచిన ఆర్బీఐ
- తటస్థ ద్రవ్య విధాన వైఖరికే కట్టుబడిన ద్రవ్య విధాన కమిటీ
- దేశ జీడీపీ వృద్ధి అంచనా 6.8 శాతానికి పెంపు
- ద్రవ్యోల్బణం అంచనాను 2.6 శాతానికి తగ్గించిన రిజర్వ్ బ్యాంక్
- గతంలో తగ్గించిన వడ్డీ రేట్ల ప్రభావం కోసం వేచి చూస్తున్నామన్న గవర్నర్




**హైదరాబాద్,అక్టోబర్01,(నిజం చెపుతాం)**
సామాన్యులు, రుణ గ్రహీతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ద్రవ్య విధాన సమీక్షలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. కీలకమైన రెపో రేటును ప్రస్తుతం ఉన్న 5.5 శాతంగానే యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) నిర్ణయాలను వెల్లడించారు. దీంతో ఇప్పట్లో గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీ రేట్లు (ఈఎంఐలు) తగ్గే అవకాశం కనిపించడం లేదు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన
# నూతన డీజీపీ శివధర్ రెడ్డి

- రాష్ట్రానికి ఆరవ డీజీపీగా నియామకం
- ఉమ్మడి ఏపీలో పలు బాధ్యతలు నిర్వహించిన శివధర్ రెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్01, (నిజం చెపుతాం)**
తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రానికి ఆరవ డీజీపీగా నియమితులైన ఆయన, బుధవారం ఉదయం లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పండితుల నుంచి ఆశీర్వచనం తీసుకున్నారు. 1994 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శివధర్ రెడ్డి, తొలుత ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో పనిచేశారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన తెలంగాణ క్యాడర్‌కు మారారు. ఐపీఎస్ అధికారిగా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు.



## బలూచిస్థాన్‌లో పాక్ ఆర్మీ డ్రోన్
# దాడులు

- కుజ్దార్ జిల్లా జెహ్రీ ప్రాంతంలో బాంబు పేలుళ్లు
- సైన్యం దాడులతో వణికిపోతున్న స్థానికులు
- నాలుగు రోజులుగా ఆర్మీ భారీ ఆపరేషన్..

**అక్టోబర్1,(నిజం చెపుతాం)**
బలూచిస్థాన్ లో పాకిస్థాన్ సైన్యం భారీ ఆపరేషన్ చేపట్టింది. డ్రోన్లు, మోర్టార్లు, శతఘ్నులతో కుజ్దార్ జిల్లాలోని జెహ్రీ ప్రాంతంపై దాడి చేస్తోంది. సొంత ప్రజలపైనే సైన్యం విరుచుకుపడుతోంది. సైన్యం దాడితో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రాణభయంతో వణికిపోతున్నారు. ఎప్పుడు, ఎటునుంచి బాంబు వచ్చి మీదపడుతుందోననే భయంతో ఇళ్లల్లోనే ఉండిపోతున్నారు.

## ప్రపంచ వృద్ధాప్య దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ సేవ




ఆలేరు అక్టోబర్ 1 (నిజం చెపుతాం) ప్రపంచ వృద్ధాప్య దినోత్సవం సందర్భంగా మేరా యువభారత్ సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో రాయిగిరి సహృదయ వృద్ధాశ్రమంలో 45 మంది వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూల నాగయ్య, మంద సోమరాజు,పరిగెల రాములు, పూల చంద్రకుమార్,చిందం విజయకుమార్,సురేందర్,పారునంది రాహుల్ తేజ,మాధవ్ కిరణ్,పూల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.ఆశ్రమ నిర్వాహకులు రఫీ మాట్లాడుతూ సేవా కార్యక్రమం నిర్వహించినందుకు క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## మంతపురి యువకుడికి గోల్డ్ మెడల్ ఘనత




ఆలేరు అక్టోబర్ 1 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన పల్లె ఇంద్ర కుమార్ గోల్డ్ మెడల్ అందుకున్నారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ కుమారుడైన ఇంద్ర కుమార్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకం పొందారు.ఈ విజయంతో తల్లిదండ్రులకు, కుటుంబానికి, గ్రామానికి గర్వకారణమయ్యారు.

## నగరపాలక పరిధిలో..అక్టోబర్ 2 న,మాంసం విక్రయిస్తే దుకాణం లైసెన్సులు రద్దు



రామగుండం అక్టోబర్ 1, (నిజం న్యూస్) అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా.. మా%శీ%సం విక్రయాలు జరపకుండా, దుకాణాలు మూసి ఉంచాలని రామగుండం నగర పాలక సంస్థ నోటీసులు జారీ చేసింది. ఆదేశాలు ఉల్లంఘించి మా%శీ%సం విక్రయాలు జరిపితే ఆయా దుకాణ దారుల లైసెన్స్ లు రద్దు చేసి,చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసుల్లో పేర్కొన్నారు.

## స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



రామగుండం అక్టోబర్ 1, (నిజం న్యూస్) బుధవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల,గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి,పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు,రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలోమంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు,గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం,ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారుస్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు,కౌంటింగ్ నిర్వహణ సంసిద్దత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని,గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు,స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న,పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో..జడ్పీ సీఈవో నరేందర్,ఆర్డీవో లు గంగయ్య,సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు,పోలీస్ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతన గ్రూప్ 1 ఉద్యోగి



రామగుండం అక్టోబర్ 1, (నిజం న్యూస్) సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని,కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు,176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా..ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27 న, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి,అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం - స్నేహబంధాల స్మృతులు




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 1(నిజం న్యూస్) సమాజంలో విద్యాసంస్థలు కేవలం జ్ఞానం పంచే కేంద్రాలే కాదు, అనుబంధాలు పెంచే ఆలయాలుగా నిలుస్తాయి. చిన్ననాటి కలలు, నవ్వులు, క్షణాలు కలిసిన ప్రాంగణం జీవితాంతం మనసుకు చెరగని ముద్రవేస్తుంది. అలాంటి అపూర్వ జ్ఞాపకాలను మరోసారి ఆస్వాదిస్తూ నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలోని వాసవి గురుకుల విద్యాలయం 2010-11 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మళ్లీ ఒక్కచోట చేరారు.దాదాపు పదిన్నరేళ్ల తర్వాత పాఠశాల మెట్లపై కాలు వేసిన విద్యార్థుల హృదయాల్లో ఉప్పొంగిన ఆనందం వర్ణనాతీతం. చిన్ననాటి తరగతి గదులు, మైదానాలు, పుస్తకాలు, స్నేహాలు %-% అన్నీ కళ్ళముందు మెదిలాయి. పక్కనే కూర్చుని చదివిన స్నేహితుడు నేడు ఉద్యోగం చేస్తుండగా, ఇంకొకరు వ్యాపారంలో స్థిరపడగా, మరొకరు ఉన్నత విద్యలో ముందడుగు వేస్తూ కనిపించడం అందరికీ గర్వకారణంగా మారింది."మా శ్రమ వృథా కాలేదని మీరు నిరూపించారు. శిష్యులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం మా పాఠశాలకే ప్రతిష్ట" అని ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అరుణ, చక్రపాణి, సత్యనారాయణ, సతీష్, గణేష్, రమేష్, సురేష్ వంటి గురువులు విద్యార్థులతో మమేకమై జ్ఞాపకాలను పంచుకోవడం ఆ క్షణాలను మరింత ప్రత్యేకం చేసింది.ఈ కార్యక్రమానికి హాజరైన కరస్పాండెంట్ మోతె తిరుపతి రెడ్డి మాట్లాడుతూ %-% "పూర్వ విద్యార్థుల అనుబంధం పాఠశాల అభివృద్ధికి దోహదం చేస్తుంది. మీరు సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు.ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థులకు ఒక కొత్త ఉత్సాహాన్ని, భవిష్యత్తులో కలిసి ముందుకు సాగాలనే సంకల్పాన్ని ఇచ్చింది. కొనుకటి ప్రశాంత్, సాయి, రాజ్ కుమార్, కల్పన, గీత, రేష్మ, రాజు, నవీన్ తదితరులు మళ్లీ కలిసిన ఆత్మీయతను పంచుకుంటూ, "ఇకపై తరచుగా కలుద్దాం, పాఠశాల అభివృద్ధికి చేయూతనందిద్దాం" అని నిర్ణయించారు.ఈ సమ్మేళనం కేవలం ఒక సమావేశం మాత్రమే కాదు, చిన్ననాటి జ్ఞాపకాల పునర్మిళనం. స్నేహబంధాలు శాశ్వతమని మరోసారి నిరూపించిన ఈ కార్యక్రమం అందరికీ చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చింది.

## ఆత్మకూర్ మండల ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు

### - వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి



ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 1(నిజం చెప్పుతాం) ఆత్మకూర్ మండలం ప్రజలకు బంధు మిత్రులకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి వారు.మాట్లాడుతూ విజయానికి సూచిక ఈ దసరా పండగ అపజయాలు మనకు పాఠలై విజయ సాధనకై కృషి మనలో ఉన్న చెడు లక్షణాలును సంహారించుకుందాం అని అన్నారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లెర్లలో భవాని మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ

### - అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి:దండు నవీన్ ముదిరాజ్



ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 1(నిజం చెప్పుతాం) పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువజన మండల నాయకులు , కేహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు దండు నవీన్ ముదిరాజ్ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ మహిషాసురవర్ధిని దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో భవాని మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దండు నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కేహెచ్ఆర్ ఫౌండేషన్ స్థాపించి ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేస్తున్న కొప్పుల హరిదీప్ రెడ్డి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు దుర్గామాత వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు నవీన్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు భవాని మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు .

## సూపర్ బజార్ ముగ్గురు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం





కాకినాడ,అక్టోబర్ 1 (నిజం ప్రతినిధి): కాకినాడ సూపర్ బజార్లో ఖాళీ అయిన ముగ్గురు డైరెక్టర్ పోస్టులకు ఎంపిక జరిగింది. కాకినాడ సూపర్ బజార్ కార్యాలయంలో ఈ కార్యక్రమం బుధవారం జరిగింది. మూడేళ్ల పాటు కాలవ్యవధిలో డైరెక్టర్లుగా ఏబీవీటీ నమశ్శివాయ, జి సుబ్రహ్మణ్యం చౌదరి, మల్లిపూడి శివరాం కృష్ణ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేయగా మల్లిపూడి సూపర్ బజార్ వైస్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు ఎస్ఆర్ఎంటి యాజమాన్యానికి, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు)లకు వారి పేరు నిలిపే విధంగా సంస్థను లాభాల బాటలో తీసుకొచ్చేందుకు పాలకవర్గం కృషి చేయాలని సూచించారు కాకినాడ నగర వినియోగదారుల అభిమానం చూరగొనేటట్లుగా అందరూ కలిసి పనిచేయాలని ఆదినారాయణ సూచించారు. ఈ సమావేశంలో సీఈవో వి శివాజీ గణేష్, ఎన్నికల అధికారి ఆర్ఎస్ సుధాకర్ రావు, ఇంకా డైరెక్టర్లు మన్నే నాగేశ్వరరావు, ముమ్మిడి పవన్ కుమార్, డీవీడీ ప్రసాద్, బి బాలకృష్ణ, డివి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బందరు రైల్వేస్టేషన్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి



మచిలీపట్నం, నిజం న్యూస్ , కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం రైల్వేస్టేషన్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కీ వినతి పత్రం అందచేసారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన రైల్వేస్టేషన్ లో ప్రయాణికులకు సరైన సదుపాయాలు లేవని అన్నారు.ప్లాట్ ఫాం మారాలంటే ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.లిఫ్ట్ సదుపాయం లేదని,దీనికారణంగా వృద్ధులు,మహిళలు,చిన్న పిల్లలు అవస్థలు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.లిఫ్టు ఏర్పాటు చేస్తామని చెప్పి చాలాకాలం అయ్యిందని,నేటికీ అది కార్యరూపం దాల్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే తిరుపతి రైలును నిలిపివేశారని అన్నారు.తిరిగి దానిని ఇక్కడ నుంచే ప్రారంభం అయ్యేవిధంగా చొరవ చూపాలని కోరారు.యశ్వంత్ పూర్ రైలు వారానికి మూడు రోజులు మాత్రమే నడుపుతున్నారని,దానిని ప్రతిరోజూ నడిపేవిధంగా చూడాలని కోరారు.అలాగే రైతుబజారు ప్రక్కన ఉన్న రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను మూసేసారని,దీనికారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.దీనిని తిరిగి తెరిపించాలని కోరారు.ఈ సందర్భంగా స్టేషన్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఎంపీ బాలశౌరి వీటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## వృద్ధుల అనుభవాలు సమాజానికి సంపద





### - ఎమ్మెల్యే నానాజీ

కాకినాడ, అక్టోబర్ 1 (నిజం ప్రతినిధి):స్థానిక రమణయ్యపేట ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ వయోవృద్ధుల అనుభవం వెలకట్టలేనిదని వారి అనుభవాలు సమాజానికి సంపద వంటివని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ లయన్స్ క్లబ్ హాలులో వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నానాజీ మాట్లాడుతూ పెద్దలను గౌరవించడం, ఆత్మీయంగా ఆదరించడం మన సంస్కృతిలో భాగమన్నారు. చాలామంది పెద్దలు కుటుంబాలలో నిరాదరణకు గురవడం బాధాకరమన్నారు. వారిని భారంగా భావిస్తున్నారన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలలో మాత్రం పెద్దలకు, పిల్లలకు మధ్య అనుబంధాలు బలంగా ఉండేవన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్దలను గౌరవంగా చూడాలని నానాజీ తెలిపారు .అసిస్టెంట్ కలెక్టర్ మనీషా ,ఆర్డీవో మల్లిబాబు, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవై శ్రీనివాస్ ,రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై డి రామారావు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సంక్షేమ సంఘం తరపున ప్రభుత్వానికి నివేదించాలంటూ వినతి పత్రాన్ని ఎమ్మెల్యే నానాజీకి సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నానాజీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు సేవలు అందిస్తున్న డాక్టర్ చల్లా భావతేజ, వై డి రామారావు, కర్రి బామిరెడ్డి, ఎం. వరలక్ష్మి, వై .సుబ్బారావు చౌదరి, కెవి రమణ రావు తదితరులను ఘనంగా సత్కరించారు. వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వి రమణమూర్తి , కృష్ణమూర్తి, వీరభద్ర స్వామి, ఎం భాస్కర్ రావు, సూర్యనారాయణ రాజు ,నరసింహం, సీతారామరాజు, ప్రసాద్ నాయుడు, న్యాయవాది యనమల రామం, డాక్టర్ దాసరి శ్రీధర్, రేలంగి బాపిరాజు, రవిశంకర్ పట్నాయక్ ,అడబాల సత్యనారాయణ, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, కే. సూర్యనారాయణ, జి .చల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ జడ్పిటిసి నామినేషన్లు ప్రారంభం?

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 01 (నిజం న్యూస్)ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఫేస్ వన్, ఫేస్ టు, ఎన్నికలు జరిగే మండలాల వివరాలు, ఫేస్ వన్ లో ఎన్నికలు జరిగే మండలాలు బయ్యారం, చిన్న గూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, మహబూబాబాద్, నరసింహులపేట, పెద్ద వంగర, తొర్రూరు, మండలాలు అక్టోబర్ 10, నుండి నామినేషన్ల స్వీకరణ, (పోలింగ్ తేదీ సమయం) 23వ తేదీ, ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు ఫేస్ టు, ఎన్నికలు జరిగే మండలాలు డోర్నకల్, గంగారం, ఇనుగుర్తి, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మరిపెడ, నెల్లికుదురు, సిరోలు, మండలాలు అక్టోబర్ 13, నుండి నామినేషన్ల స్వీకరణ, (పోలింగ్ తేదీ సమయం) 27వ తేదీ, ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు.

# 28వ ఆవిర్భావ వేడుకల్ని ఘనంగా నిర్వహించండి

**- దుడ్డేలరామ్మూర్తి మహబూబాబాద్ జిల్లా కేంద్రం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 01 (నిజం న్యూస్) గుండ్లకుంట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు అనంతరం సభకు జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కెవిపిస్ 28వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు గ్రామ గ్రామాన ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యం కోసం కెవిపిఎస్ పనిచేస్తుందని సంఘం ఆశయాలు లక్ష్యాలు అన్ని ప్రాంతాల్లో దళితుల్ని ఐక్యం చేస్తూ ఆవిర్భావ వేడుకల్ని నిర్వహించాలని కెవిపిఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మచ్చ వెంకన్న కందుకూరి రాంబాబు పూల సురేష్ బొల్లంపల్లి సురేష్ గుడిశాల రామ్మూర్తి హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలలో పోటీకి సన్నద్ధం కావాలి

**- మహబూబాబాద్ జిల్లాలో 25 %వీుజ% , 50 సర్పంచ్, 6 %ూఱజ%, 150 వార్డు మెంబర్ల స్థానాలలో పోటీకి సన్నద్ధం కావాలి**
**- సిపిఐ జిల్లా ఎన్నికల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి పిలుపు**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 01 (నిజం న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా అత్యవసర ఎన్నికల సమావేశం ఈరోజు వీరభవన్ లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాబోతున్న ఎంపీటీసీ జడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లాలోని కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు ముఖ్యంగా ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో సయోధ్యకుదురుచుకొని ముందుకు పోయామన్నారు వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్తో సయోధ్య కై చర్చలు జరుగుతున్నాయన్నారు ఈ ఎన్నికల్లో కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఎన్నికలకు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమం మానుకోట జిల్లా ఉద్యమం అనునిత్యం మానుకోట ప్రజా ఉద్యోగ కార్మిక రైతాంగ విద్యార్థుల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్నామని సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి కోరారు నిత్యం ప్రజల కోసం ఉద్యమించే సిపిఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి అజయ్ సారథి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ నాయకులు పెరుగు కుమార్ కట్లోజు పాండురంగ చారి చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న కరణం రాజన్న నెల్లూరు నాగేశ్వరరావు తండ సందీప్ చొప్పరి శేఖర్ సారిక శ్రీనివాస్ మారగాని బాలకృష్ణ జంపాల వెంకన్న తురక రమేష్ బైస స్వామి మాలోతు రవీందర్ వీరవెల్లి రవి కొమ్ము నారాయణ తూటి వెంకటరెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1అధికారి గా ఎంపిక



రామగుండం అక్టోబర్ 1, (నిజం న్యూస్)సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్,జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్దపల్లి జిల్లా,గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలో ఏ.సి.టి.ఓ గా..ఎంపికైన అర్ల సాగర్ ను కలెక్టర్ అభినందించారు.

# సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజ వాహన పూజ



మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్, అక్టోబర్, 01 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజ మరియు వాహన పూజ నిర్వహించిన ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయప్రతాప్, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు. విజయదశమిని పునస్కరించుకొనిఈ రోజు జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూజలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్,విజయప్రతాప్, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,రూరల్ సీఐ సరవయ్య,ఆర్.ఐలు అనిల్, సోములు, భాస్కర్, నాగేశ్వర్రావు, అధికారులు సిబ్బంది తొ పాల్గొని ఆయుధలకు మరియు వాహనలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండగ ముందు ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు, సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తరపున పోలీస్ సిబ్బందికి, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# దుర్గ మాతను దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)వల్లబ్ నగర్ 33 వార్డులో రామ్ సేన యూత్ మరియు మహిళా సంఘం సభ్యులచేత నెలకొల్పిన దుర్గామాత విగ్రహం దగ్గర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రిగారి మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ మాజీ కౌన్సిలర్స్ ఉ ఒగ్ల%శీ% తిరుమల్ అలేఖ్య గులాం సూర్యవంశం గిరి సునీల్ వాల్మీకి చిట్యాల రాము బీచుపల్లిసాగర్ రాఘవేంద్ర క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం అక్టోబర్ 1,( నిజం న్యూస్) మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు..పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్. సెప్టెంబర్ నెలలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ,డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో..250 డెలివరీ లు జరిగాయని,ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారుగతంలో సరాసరి ఓపీ నెలకి 12,500 ఉండగా..గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని,దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ,పీడీ యాట్రిక్స్, గైనకలజీ,కంటికి సంబందించిన ఓపీ, చెవి,ముక్కు,గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఓపీలు రెట్టింపు కొన్ని విభాగాలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్లు ఒక నెలకు సరాసరి 1100 ఉండగా..ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని,గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా,ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది.జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా..ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు.ఈ సంఖ్య నెలకు 20 ఉండగా,నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను, 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని,గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని,నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారుగతంలో టిఫ్ఫా స్కానింగ్ లు,2 డి ఎకో సేవలు జరిగేవి కావని,నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు,164 2 డి ఎకోలు చేయడం జరిగిందని అన్నారు.గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా,అందులో 4,581గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు.వీరందరికీ 100 శాతం,నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు.రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో.. 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో..72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి.వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు.ఎన్.సి.డి. స్క్రీనింగ్ 416530 మందికి 95 శాతంగా..స్క్రీనింగ్ నిర్వహించారు.స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది.అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా.. పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

# జాతీయ రక్తదాన దినోత్సవ శుభాకాంక్షలు

**- కులం మతం లేనిది.వర్గం వర్గం తెలయనది.**
**ఈ సృష్టిలో రక్తం ఒక్కటే. రక్తదానం చేయండి కరీంనగర్ ప్రాణదాతలుకండి..**
**- రక్త దానం పుణ్య కార్యక్రమం**
**-రక్తదాతలు అందరికీ ఆదర్శంగా నిలవాలి సామాజిక సేవకులు గాలిపేల్లి కుమార్.**



కరీంనగర్ అక్టోబర్01(నిజం చెపుతాం)సామాజిక సేవకుడుగాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు దాదాపు ప్రత్యేక్షంగా పరోక్షంగా 7,000 వేల మందికి పైగా ప్రమాదంలో ఉన్నవారి రక్తదానం రక్త కణాలు అందిచటం వల్లన నిను రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నాను అని, సామాజిక సేవ చేయాలనే కోరికతో అప్పటి నుండి ప్రమాదాల బారిన పడిన వారికీ నావంతు సేవ చేస్తున్నాను అని బాధితులకు, గర్భవతులకు రక్తదానం చేస్తూ సుమారు 18 సంవత్సరాల నుండి సేవచేయడం చేయించడం ప్రారంబించాను. రక్త దానంతో పాటు విద్యార్థి దశ నుండి ఇప్పటి వరకు పలు విద్య, వైద్యం,పర్యావరణ పరిరక్షణకు పలు సేవాచేస్తున్నాను రక్తదాతలను ప్రోత్సహిస్తూ నావంతు కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా సుమారు 7,000 వేల మందిచేత రక్తదానం చేయించివారిని చూసి నేను స్వయంగా 54 సార్లు రక్తదానం చేసినాను 54 మందికి రక్తదానం చేయడం సంతోసంగా ఉంది. దానితో పాటు రోడ్డుపక్కన ఆకలితో అలమటిస్తున్న చలించిపోయి వారికీ అన్నదానం చేస్తూ వృద్ధులు నిరాశ్రనంతో పాటు విద్య వైద్య రంగాలలో అనాథలను చూసి తగిన సహాయ సహకారం అందిస్తున్నాను అని ప్రమాదాలకు గురైన వారికి అవసరమైన రక్తం రక్త కణాలు అందిస్తున్నాను, నేటి తరం యువత సేవా భావాన్ని అలవరచుకొని రక్త దానంతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు కూడా చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాను. ఈ నిరంతర ప్రక్రియలో నాకు ఎంతో మంది స్నేహితులు దాతలు సహకారం అందించారు. దీంతో పాటు విద్య వైద్యం పర్యావరణ పరిరక్షణ కోసం కూడా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. వారి అందరికి దాన్యవాదులు, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా ము%శీ%దుకు పోతాను అని కరీంనగర్ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తాను అని అన్నారు.

# అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం పెద్దమందడి మండలం మణిగిల, పెద్దమందడి, అల్వాల గ్రామాలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మొదట మని గిల్ల గ్రామంలోని హరిజనవాడలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పెద్దమందడి మండల కేంద్రంలోనీ శ్రీ చెన్నకేశవ ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అల్వాల గ్రామా ఆలయంలో ప్రతిష్టించిన అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మణిగిల్ల గ్రామ నాయకులు తిరుపతిరెడ్డి, మద్దిలేటి, సురేష్ , నరసింహ రెడ్డి, వెంకయ్య, చావ్వ రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అనుగ్రహం వల్ల ప్రజలంతా బాగుండాలి

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)దుర్గామాత అనుగ్రహం వలన ప్రజలంతా బాగుండాలని అందులో మనం కూడా ఉండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.దేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఖిల్లా ఘణపురం మండలం లోని మండల కేంద్రంలోని కుర్వగేరిలో ప్రతిష్టించిన అమ్మవారిని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించుకున్నారు.అనంతరం వెంకటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకునే ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం పార్వతపురం గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం మామిడిమాడ గ్రామం లో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో ఖిల్లా ఘణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గంధం ప్రత్యూష మృతదేహానికి నివాళు లర్పించిన ద్యారపోగు వెంకటేష్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెవ్వుతాం)వనవర్తి పట్టణం హరిజనవాడ 21వ వార్డు కు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ గంధం ప్రసాద్ కూతురు గంధం ప్రత్యూష చాలా రోజులుగా అనారోగ్యం బాగు లేక రాత్రి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ గారు గంధం ఆంజనేయులు గంధం శ్రీనివాసులు జయమ్మ ద్యారపోగు నరసింహ ఈరపోగు అంజి బొనుగుల అశోక్ ద్యారపోగు బాలమ్మ వార్డు పెద్దలు అందరూ కలిసి మరణించిన గంధం ప్రత్యూష గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉ ంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీగా ఏర్పాట్లు





**- జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం తో కలిసి అనువైన కౌంటింగ్ కేంద్రాల బిల్డింగ్ లను పరిశీలించారు. నర్సింగాయ పల్లి శివారులోని డిగ్రీ కళాశాల, జె.ఎన్.టి.యు పి.జి కళాశాల భవనాలను పరిశీలించిన కలెక్టర్ కౌంటింగ్ కొరకు అవసరమైన గదులు, పార్కింగ్, స్ట్రాంగ్ రూమ్ తదితర అవసరాలకు అనుగుణంగా భవనాన్ని పరిశీలించారు.డిగ్రీ కళాశాలలో వనపర్తి, పానగల్, కొత్తకోట, పెబ్బేరు, గోపాల్ పేట, ఘనపూర్, పెద్దమందడి, శ్రీరంగాపూర్, ఎదుల, రేవల్లి మండలాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, లెక్కింపు కేంద్రం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలని, మిగిలిన ఆత్మకూరు, అమర్చింత,మదనపూర్, చిన్నంబావి, వీపనగండ్ల జె.ఎన్.టి.యు. పోస్ట్ గ్రాడ్యూట్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉందని సూచించారు.స్ట్రాంగ్ రూమ్, లెక్కింపు ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు సి.సి. కెమెరాలు, బారికెడింగ్ తదితర ఏర్పాట్లు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ రమేష్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## క్రీడాకారులను అభినందించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన సీనియర్ మెన్స్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో విన్నర్ గా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్న వనపర్తి జిల్లా జట్టును వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి క్రీడాకారులను మరియు డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ అసోసియేషన్ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సుధీర్ కుమార్ రెడ్డి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కృష్ణ కుమార్ రెడ్డి ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, వెంకట్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల తిరుపతి, కోశాధికారి అప్సర్, కోచ్ రాజేందర్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనపర్తి సంస్థానాదీషులు రాజా కృష్ణా దేవర రావు కు సన్మానం

**- వనపర్తి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం**
**- వనపర్తి సంస్థానాధీశుల కృషి ప్రశంసనీయము**
**- ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)వనపర్తి సంస్థానాన్ని పరిపాలించిన రాజా రామేశ్వరరావు వంశానికి చెందిన రాజా కృష్ణదేవరావు తో పాటు ఆయన తనయుడు ఆరుద్ర రాజారావు సంస్థానా దీషులకు బుధవారం దసరా నవరాత్రుల పండుగ సందర్భంగా వనపర్తి పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బొల్లంపల్లి నగేష్ తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు గట్టు వెంకన్న, ఆర్ బి రవి సాగర్, వెంకటేష్, ఉప్పల భాస్కర్, నరేష్, శ్రీకాంత్, దిలీప్, శివ, అనిల్, తదితరులు ఘనంగా శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. వనపర్తి సంస్థానాన్ని పరిపాలించిన రాజా రామేశ్వరరావు చరిత్ర నేటికీ మరువురాని జ్ఞాపకాలు ఈ జిల్లా లోని ప్రజలకు చిరస్మరణీయంగా మిగిలిపోయిందని అలాంటి గొప్ప సంస్థానా దీషులుగా రాజా రామేశ్వరరావు చేసిన కృషిని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించిన సహాయ సహకారాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. వనపర్తి లో ఇప్పటికీ చెక్కుచెదరని ఆనాటి రాజా రామేశ్వరరావు నెలకొల్పిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు సప్త సముద్రాలు ఈ ప్రాంత ప్రజలకు చిరస్మరణీయంగా మిగిలిపోయినట్లు వనపర్తి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గుర్తు చేశారు. 1957 నుంచి 1977 వరకు మహబూబ్ నగర్ లోక్ సభ సభ్యుడుగా రాజారామేశ్వరరావు పని చేశారని ఆయన జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేశారని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. వనపర్తి సంస్థానంలో మొత్తం 124 గ్రామాలను రాజారామేశ్వరరావు ఆధీనంలో కొల్లాపూర్, నాగర్ కర్నూల్ ,అచ్చంపేట. కల్వకుర్తి, తదితర ప్రాంతాలను ఆయన ఆధీనంలో ఆనాడు ఉన్నట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా వనపర్తి జిల్లాలో ప్రజలకు తాగునీరు సాగునీరు అందించాలని లక్ష్యంతో ఆసియా ఖండంలోనే మొట్టమొదటి సైఫన్ సిస్టం కలిగిన సరళ సాగర్ ప్రాజెక్టును ఆటోమేటిక్ గేట్లతో నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. అంతేకాక ఈ ప్రాంతంలో సప్త సముద్రాలను నిర్మించి రైతాంగానికి సాగునీరు తాగునీరు అందించాలని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాజా రామేశ్వరావు చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. కృష్ణ సముద్రం,గణపసముద్రం, శంకర సముద్రం, రంగసముద్రం, సరళ సాగర్, ప్రాజెక్టులను నిర్మించారని పేర్కొన్నారు. రాజా రామేశ్వరం 19వ శతాబ్దానికి చెందిన ప్రజల మనిషిగా ఈ ప్రాంత పేద ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరణీయంగా మిగిలిపోయారని అన్నారు. ఈ ప్రాంతం మొత్తం రాజారామేశ్వరరావు అధీనంలో ఆనాడు ఉన్న విషయాన్నీ గుర్తు చేశారు. ప్రస్తుతం రాజా రామేశ్వరరావు వంశస్థుడు రాజా కృష్ణదేవరావు తోపాటు ఆయన తనయుడు ఆరుద్ర రాజారావు ఇప్పటికీ రాజా రామేశ్వరావు ఆశయాలను ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం పరితపిస్తూ పని చేస్తున్నారని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బొల్లంపల్లి నగేష్, గట్టు వెంకన్న, ఆర్ బి రవి సాగర్, వెంకటేష్, ఉప్పల భాస్కర్, నరేష్, శ్రీకాంత్, దిలీప్, శివ, అనిల్ అన్నారు. గత నెలలో నిర్వహించిన గణేష్ ఉ త్సవాల సందర్భంగా రాజా కృష్ణదేవరావ్ కృషి మేరకు పాలిటెక్నిక్ కళాశాల మైదానం ముందు గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని తొమ్మిది రోజులు నిత్య పూజలు జరుపుకొని వైభవంగా గణేష్ నిమజ్జనం జరుపుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల మైదానం ముందు గణేష్ విగ్రహాన్ని నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చిన వనపర్తి సంస్థానా దీషులు రాజా కృష్ణదేవరావ్ తో పాటు ఆయన తనయుడు ఆరుద్ర రాజారావును సన్మానించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలు రాబోయే రోజులో వనపర్తి సంస్థాన దీషులు రాజా కృష్ణదేవరావు తో పాటు ఆరుద్ర రాజారావు ఈ ప్రాంత ప్రజల కోసం ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

## నర్సంపేట డివిజన్ లో లంబాడీ ల రిజర్వేషన్ పరిరక్షణ ర్యాలీ. డా. అనిల్ కుమార్




నర్సంపేట మండలం 01 అక్టోబర్ 2025 (నిజం చెపుతాం న్యూస్ ):నర్సంపేట నియోజకవర్గం లో ఉన్న లంబాడీ అన్నదమ్ములు ఈరోజు తలపెట్టిన లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ ర్యాలీకి యావత్ యువత తరలివచ్చి విజయవంతం చేసిన నా లంబాడీ బిడ్డలకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ మన అస్తిత్వంతో పాటు రిజర్వేషన్ దెబ్బతీసే విధంగా కొంత మంది ఆదివాసీ నాయకులు తమ రాజకీయ మనుగడను స్థిరంగా ఉ ండడానికి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టే విధంగా జాతి బిడ్డలు తమ తమ విలేజ్ నుండి అధికసంఖ్యలో వచ్చి జాతి ఐక్యత చాటిన నర్సంపేట లంబాడీ లు అందుకు అనిల్ కుమార్ మాట్లాడుతు రాజకీయ లబ్ది కోసం గిరిజనుల మధ్య చిచ్చు పెట్టిన వారికీ తగిన శిక్ష అనుభవిస్తారని, గిరిజనులకు రెచ్చ గొట్టే ప్రయత్నం చేసిన సోయం బాబు రావ్, తెల్లం వెంకట్రావ్ లను కాంగ్రెస్ పార్టీ నుండి భయిస్కరించాలని ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. లేకపోతే లంబాడీలు తగిన ప్రభావం చూపెడతారని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో భాగంగా నెక్కొండ మండలం జాక్ కన్వీనర్ భూక్యా వెంకన్న రాథోడ్,ఖానాపూర్ గోర్ సేన అధ్యక్షుడు తేజవత్ లవన్ నాయక్, వెంకన్న, సురేష్ మరియు వివిధ తండల యువకులు పాల్గొన్నారు.

## అమ్మవారి మండపం దగ్గర ఘనంగా పూజలు




జడ్చర్ల అక్టోబర్1, (నిజంచెపుతాం) దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అయిన మహర్నవమి సందర్భంగా గౌరీ శంకర్ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జడ్చర్ల మండల డిజిటల్ మీడియా సభ్యులు ఈ కార్యక్రమంలో ఓం న్యూస్ ప్రతినిధి కిరణ్ కుమార్ నిజం చెపుతాం పత్రికా ప్రతినిధి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకున్న బీజేవైఎం ప్రెసిడెంట్



జడ్చర్ల అక్టోబర్ 1 (నిజం చెపుతాం) బుధవారం జడ్చర్ల కావేరమ్మపేట హనుమాన్ టెంపుల్ ఏర్పాటుచేసిన అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్ .శ్రీకాంత్ స్వామి . ముష్టిరమేష్. చటమోని శ్రీకాంత్ యాదవ్. లింగం దోమ యాదగిరి. రమేష్ తదితరులు పాల్గొన్నారు

## విలేకరిపై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**



మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్, అక్టోబర్, 01 (నిజం న్యూస్) ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తేదీ: 29.09.2025 రోజున జర్నలిస్ట్ ఐన లావుడ్య రాంకుమార్ కు ఎల్ హెచ్ పి ఎస్, నాయకుడైన భీమనాయక్ అనే వ్యక్తి పలుమార్లు ఫోన్ చేసి ఒక న్యూస్ గురించి మాట్లాడేది ఉన్నదని వాళ్ళ ఇంటికి రమ్మని చెప్పగా, జర్నలిస్ట్ రాంకుమార్, భీమనాయక్ దగ్గరకు వెళ్ళినాడు, అప్పుడు బీమానాయక్ మరియు రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు ఇష్టంఉన్నట్లు తనను బూతులు తిట్టి, చేతులతో కొట్టి, తన మొబైల్ ఫోన్ గుంజుకుని పగులగొట్టినారని మరియు తనని చంపుతామని బెదిరించినారని పైన తెలిపిన సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ లావుడ్య రాంకుమార్ ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియపరిచినారు.

## రావణ దహనానికి కుటుంబ సభ్యులతో తరలిరండి. అందరం కలిసి ఆహ్లాదంగా పండుగను జరుపుకుందాం

**- ప్రజానీకానికి అనిరుద్ రెడ్డి ఆహ్వానం.**



జడ్చర్ల అక్టోబర్1 (నిజంచెపుతాం)దసరా పండుగ పురస్కరించుకొని జడ్చర్ల డిగ్రీ కళాశాల మైదానంలో వైభవంగా నిర్వహించనున్న రావణ దహన కార్యక్రమానికి అందరూ కుటుంబ సభ్యులతో కలిసి రావాలని శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు ఆహ్వానించారు. గురువారం దసరా పండుగ సందర్భంగా బుధవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. మునుపెన్నడు జరగనంత శోభాయమానంగా ఈసారి జడ్చర్ల ప్రజలు దసరా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, పట్టణ మొత్తాన్ని నవరాత్రి తొలి రోజు నుంచే తన సొంత ఖర్చులతో విద్యుత్ దీపాలంకరణ చేయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మెరిసిపోతున్న రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో జడ్చర్ల 10 రోజుల ముందే పండగ శోభ వచ్చిందన్నారు. వాడ వాడల నిర్వహించిన బతుకమ్మ వేడుకలలు గతంలో కంటే ఈసారి మరింత ఆనందంగా జరుపుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల డిగ్రీ కళాశాల మైదానంలో రావణ దహనానికి భారీ ఎత్తున బాణాసంచా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. గురువారం సాయంత్రం జరిగే రావణ దహనం కార్యక్రమం బానసంచాలతో అందరిని ఆకట్టుకుంటుందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమానికి జడ్చర్ల ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో సహా భారీగా తరలివచ్చి రావణ దహనాన్ని వీక్షించాలని కోరారు. నిరంతరం విధి నిర్వహణలో బిజీ గా ఉండేమీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది కూడా తమ రూపాలతో ఈ కార్యక్రమానికి రావాలని అనిరుద్ రెడ్డి ఆహ్వానించారు.

## దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేసిన జెకె ట్రస్ట్



నవాబు పేట అక్టోబర్ 1 (నిజం చెపుతాం) మండల కేంద్రము లో ఏకలవ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని బతుకమ్మలను ఏర్పాటు చేసిన మహిళలకు జెకె కుటుంబ ట్రస్టు మహిళా డైరెక్టర్లు ట్రస్టు ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అనంతారం విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆయుధపూజ

ఉమ్మడి జిల్లా బ్యూరో,అక్టోబర్1 (నిజంచెపుతాం) దసరా ఉత్సవాలను పురస్కరించుకుని భువనగిరి మండలం అనంతారం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఆయుధ పూజా నిర్వహించి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విధి నిర్వహణలో విద్యుత్ కార్మికులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా, కార్మికులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ లు జోగు వెంకటేశం,సత్యనారాయణ, లైన్మెన్ లు కలకొండ నరసింహ, శ్రీనివాస్, రమేష్ రెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ లు మంచాల లింగస్వామి,భూపెల్లి యాకూబ్,వెల్దుర్తి నవీన్ కుమార్, ఆపరేటర్ ఇంజ మహేష్,సాయి,క్రాంతి కుమార్,మహేందర్ మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తగ్గిన జీఎస్టీ బోర్డులు ప్రతి దుకాణంలో ఏర్పాటు చేయాలి..

**- కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)ఇటీవల కేంద్ర ప్రభుత్వం వివిధ వస్తువులపై తగ్గించిన జిఎస్టి వివరాలను తెలిపే బోర్డులను అన్ని దుకాణాల్లో ఏర్పాటు చేయాలని కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ గోపాల్ నారాయణ మహబూబ్ నగర్ లో పలు మెడికల్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సుమారు 400 రకాల వస్తువులపై తగ్గించిన జిఎస్టి సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చిన కారణంగా పాత నిల్వ ఉన్న వస్తువులను దుకాణా దారులు తగ్గించిన జిఎస్టి ప్రకారమే అమ్మకాలు జరపాలని లేనిచో వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1915 లేదా వాట్సాప్ నెంబర్ 88001915కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. చేసిన వివరాలు కేంద్ర ప్రభుత్వానికి చేరుతాయని అన్నారు పాత స్టాక్ విషయంలో వచ్చే నష్టాన్ని దుకాణాల యజమానులు లేదా కంపెనీ యజమానులు భరించాలని ఆయన అన్నారు. ప్రతిరోజు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని తగ్గిన జిఎస్టి వివరాలు తెలుసుకొని తగ్గిన జీఎస్టీ ప్రకారం అమలు చేయాలని అన్నారు.

# ఫుట్బాల్ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)ఈనెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగిన ఫుట్బాల్ కంప్యూటర్ లో వనపర్తి జట్టు విజయం సాధించినా సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తిరుమల హిల్స్లోని తన నివాసం వద్ద క్రీడాకారులను అభినందించి శాలువాలతో సన్మానించారు.



# అంబర్‌పేట్ డివిజన్ ఎం సి హెచ్ కాలనీలో నవరాత్రుల సందర్భంగా హెూమం కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే

అంబర్పేట్: అక్టోబర్01( నిజం చెపుతాం ) అంబర్‌పేట్ డివిజన్‌లోని ఎం సి హెచ్ కాలనీలో నవరాత్రుల పురస్కరించుకుని శ్రీ రంగు వెంకటేశ్ గౌడ్ మరియు రంగు సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా హెూమం మరియు పూజా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్య అతిథులుగా అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ , సీఐ శ్రీ కిరణ్ కుమార్ , ఎస్సై సురేష్ హాజర్రై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారు భక్తులతో కలిసి హెూమ కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు అతిధులకు సన్మానం చేసి, వారిని ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ, “రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి” అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, అంబర్‌పేట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, రంగు సతీష్ గౌడ్, రాజ్ కుమార్, దినేష్, నిర్వాహకులు నరేందర్, సూరజ్ ముదిరాజ్, నరేష్ యాదవ్, సురేష్, నాగరాజ్, యశ్వంత్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో దేవిశరనవరాత్రోత్సవాల నిమజ్జనం నిర్వహించూసుకోవాలి

**- వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్: సాగర్**
**- నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన: ఎస్ ఐ వీరేందర్‌బి**

చింతకాని అక్టోబర్ 01:నిజం చెపుతాం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎస్ ఐ వీరేందర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైరా సి ఐ సాగర్ పాల్గొని మాట్లాడుతూ దేవీనవరాత్రి ఉత్సవాల ముగింపు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, డిజెలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిభంధనలు ఉల్లంఘించరాదాని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్ ఐ వీరేందర్ మాట్లాడుతూ రామక్రిష్ణపురం,అనంతసాగర్,పాతర్లపాడు గ్రామాలు పోలీస్ నిఘాలో ఉన్నాయని అలజడులు సృష్టిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# భవన నిర్మాణ కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డు కార్డులు పొందాలి

**- అధ్యక్షుడు. యారవ శ్రీనివాస్.**

నేరేడుచర్ల, ఆగష్టు /నిజం చెపుతాం న్యూస్::భవన నిర్మాణ కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డు కార్డులు పొందాలని నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అన్నారు.బుధవారం నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నిత్యం ప్రమాదాల అంచున అందమైన భవనాలు నిర్మాణం చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు.సంక్షేమ బోర్డు ప్రమాద బీమా 10 లక్షలు,సాధారణ మరణ బీమా 2 లక్షలకు పెంచాలన్నారు.ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు లోని నిధులు పక్కదారి మల్లకుండా,కార్మికుల సొమ్ము కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. ప్రభుత్వం కార్మికుల పెండింగ్ క్లెయిమ్ల నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులకు అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలని,60 సంవత్సరాలు దాటిన కార్మికులకు 5 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డు కార్డులు పొంది,రెన్యువల్ లో ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్,కోశాధికారి గుంజ రవీందర్,చిన ఖాజావలి, కోటేశ్వరరావు,షరీఫ్,అజయ్ కుమార్,బిక్షం,సైదా,కరీముల్లా,మట్టయ్య,నాగరాజు,నాగుల్ మీరా, వెంకన్న,శ్రీను,శివ తదితర కార్మికులు పాల్గొన్నారు.



# హక్కుల పరిరక్షణ కోసం పోరాడుదాం..

**- వలస ఆదివాసీల సాగు భూముల జోలికి రావద్దు..**
**-వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి.పత్రాలు**

చర్ల అక్టోబర్ 1( నిజం చెపుతాం ) ఆదివాసీల హక్కులను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు, బుధవారం అటవీ ప్రాంత తిమ్మిరిగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసులు భారతదేశంలో ఎక్కడ నివసించినా ఆదివాసులే అవుతారు, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వలస ఆదివాసులకు హక్కులు కల్పించకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు,భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణకు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు, అడవుల్లో ఉన్న సహజ సంపదకు రక్షకులుగా ఉన్న ఆదివాసీలను అడవికి దూరం చేసి సహజ సంపదను దోపిడీ చేయాలని కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు, ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అదేవిధంగా వలస ఆదివాసులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, వలస ఆదివాసుల, స్థానిక ఆదివాసుల భూముల జోలికి రావద్దని ఫారెస్ట్ అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఆదివాసులకు అండగా సిపిఎం పోరాడుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్,మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ, శ్యామల చంద్రం,ఇరప ముత్తయ్య,మడకం రాజు, జోగయ్య,రవి,బన్నీ, తదితరులు పాల్గొన్నారు.



# వేల్పూర్ గ్రామానికి చెందిన కోమనపల్లి శ్రీ వల్లిని శాలువాతో సత్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**- తెలంగాణ నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియవర్గంలో వేల్పూర్ మండల్**

సావిత్రీబాయి ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో మలేషియాలో నిర్వ హించిన బతుకమ్మ, దసరా సంబరాలలో శాస్త్రీయ నృత్య పోటీల్లో ఎంపికై ఈనెల 28న మలేషియా లో కూచిపూడి, ఆంధ్ర నాట్యంలో ప్రతిభ కనబరిచిన వేల్పూర్ గ్రామనికి చెందిన కోమనపల్లి శ్రీవల్లి ని శాలువాతో సత్కరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి... ఈ సందర్భంగా శాస్త్రియ నృత్యంలో ఇంకా ఎత్తుకు ఎదగాలని, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసేలా కృషి చేయాలనీ ఎమ్మెల్యే అకాక్షించారు



# ప్రమాద బీమా పాలసి చెక్కు అందజేత

**- 15 లక్షల ప్రమాద బీమా పాలసీ చెక్కు అందజేయుట**
**(ఊరుకొండ మండల్ అక్టోబర్ 1 నిజం చెపుతాం) యం.భూమన్న, తపాలా శాఖ పర్యవేక్షకులు వనపర్తి డివిజన్**

కీర్తిశేషులు తెరపోగు.చిన్న వెంకటయ్యరామంరెడ్డి పల్లి గ్రామం ఊరుకొండ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా వాసి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. పాలసీదారుడు ఇదివరకు రామంరెడ్డి పల్లి బ్రాంచ్ తపాలా కార్యాలయంలో తపాలా శాఖ ఐపిపిబీ ద్వారా 15 లక్షల ప్రమాద బీమా పాలసీ చేసి ఉన్నారు. ఈ పాలసీ కు నామిని ఐనా పాలసీదారుని భార్య తెర పోగు పద్మ 15 లక్షల ప్రమాద బీమా చెక్కును . యం. భూమన్న, తపాల శాఖ పర్యవేక్షకులు, వనపర్తి డివిజన్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపాల శాఖ ఎల్. సైదా నాయక్, తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు, జడ్చర్ల భవాని గౌడ్ స్టెనో వనపర్తి డి.ఓ, సైదులు యస్.పి.యం మార్చాలా యస్.వో, లక్ష్మీదేవి మెయిల్ వర్సెస్, జడ్చర్ల సబ్ డివిజన్ మరియు బి.హంసమ్మ బి.పి.యం రామ్ రెడ్డి పల్లి బి.వో, కృష్ణ బి.పి.యం ఊరుకొండ, శ్రీనివాస్ బి.పి.యం జకినాలపల్లి బి.వో మార్చాలా ఉప తపాల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఐపిపిబి తరపున పచ్చల.యశస్వి ఐ.పి.పి.బి సీనియర్ మేనేజర్ నాగర్ కర్నూల్ బ్రాంచ్, సంకోజు నిష్ణ ఐ.పి.పీ.బి ఎగ్జిక్యూటివ్ రామ్ రెడ్డి పల్లి గ్రామం తరపున ఉమాదేవి, వసుపతమ్మ, భాగ్యమ్మ, బి. వెంకట్ రెడ్డి, భరత్ రెడ్డి, జి యశోద, జి లింగమ్మ, జి లక్ష్మమ్మ రామ్ రెడ్డి పల్లి పెద్దలు తదితరులు పాల్గొన్నారని యం.భూమన్న, తపాలా శాఖ పర్యవేక్షకులు వనపర్తి డివిజన్ ఒక ప్రకటనలో తెలియజేసినారు.



# కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల బైండోవర్

గరిడేపల్లి అక్టోబర్ 01 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కుతుబ్ షాపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. బుధవారం రోజు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులను గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తాసిల్దార్ బండ కవిత సమక్షంలో బైండోవర్ చేశారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా జరిగేలా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. రాజకీయ వర్గాల మధ్య ఎలాంటి విభేదాలు, గొడవలు తలెత్తకుండా కఠినమైన పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ చట్టపరమైన పరిధిలోనే వ్యవహరించాలని, ఎవరైనా హింసాత్మక చర్యలకు పాల్పడితే లేదా ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్టం ముందు నిలబెట్టబడతారని స్పష్టం చేశారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

గరిడేపల్లి అక్టోబర్ 01 (నిజం చెబుతాం) గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. బుధవారం రోజు ధర్నా కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధికంగా ఉపాధిని కల్పించేది నిర్మాణరంగం మాత్రమే ఉపాధిని కల్పించే దానిలో ఇది రెండవ స్థానాన్ని కలిగి ఉన్నద ఈ రెండు దశాబ్దాల కాలంలో అభివృద్ధి దశలో ఈ రంగం దూసుకెళ్తుంది. నిర్మాణా రంగంలో ప్రమాదకరంగా పనులు ఉండడంతో జీవితాలకు భద్రత లేకపోవడంతో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. దీనితో వారి కుటుంబాలు దినాస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయి. పని ప్రదేశాలలో అడ్డల వద్ద తాత్కాలిక పర్మినెంట్ షెల్టర్స్ నివాసానికి విశ్రాంతికి ఏర్పాట్లు లేవు మంచినీరు స్నానాలు గదులు టాయిలెట్స్ విద్యుత్ సౌకర్యం ప్రథమ చికిత్స సదుపాయాలు లేవు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుంజా నరసింహారావు, భక్తుల నరేష్, పెద్ద లింగయ్య, అజిత్, జానయ్య, లింగయ్య, ధరావత్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రమణయ్య, గుంజ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# సాహితీ కళా సేవాసమితి విజయదశమి -2025 అవార్డును అందుకున్న డప్పు కళాకారుడు అమరవరపు సతీష్



గరిడేపల్లి అక్టోబర్ 01 (నిజం చెపుతాం) బుధవారం రోజు సాహితీ కళా సేవాసమితి ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ భవన్ అబిడ్స్ హైదరాబాద్ లో బతుకమ్మ దసరా సంబురాల విజయదశమి పురస్కారాల 2025 వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వప్నకిషోర్ ఉల్లెందుల అధ్యక్షతన జరిగిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో డా,, బద్దం రఘువీర్ రెడ్డి,వంశీ కృష్ణ ప్రతాప్, కేశరాజ్ వెంకట ప్రభాకర్ రావు, రాంకీ వెలగాడ, మీడిశెట్టి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ విజయదశమి పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు స్వప్నకిశోర్ ఉల్లెందుల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి వారికీ విజయదశమి పురస్కారాలు అందజేస్తామని అందులో భాగంగా కళారంగంలో తన బృందంతో ముందుకెళ్తున్న డప్పు కళాకారుడు డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ ను ఉత్తమ డప్పు కళాకారుడిగా గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగినది అని అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ మాట్లాడుతూ కళారంగంలో ఈ విజయదశమి పురస్కారం అందుకోవడం చాలా సంతోషం ఉన్నదని అన్నారు. ఈ సన్మాన, సత్కారం, అవార్డులు మరింత బాధ్యతలను పెంచాయని అన్నారు. ఇక ముందు కూడా ఇంకా రెట్టింపు ఉత్సహంతో కళారంగం కొరకు పాటుపడుతానని అన్నారు. ఇట్టి పురస్కారం సందర్భంగా సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం, కుటుంబం సభ్యులు, బంధువులు, అప్పన్నపేట గ్రామ ప్రజలు, కళాకారులూ, మిత్రులు సంతోషం వ్యక్త పరిచారు.

# బాధ్యులపై తగు చర్యలు తప్పవు - ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

అదిలాబాద్ అక్టోబర్ 01,(నిజం చెపుతాం) స్థానిక ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక చౌక్ ప్రాంతం నందు ఒక 19 సంవత్సరాల యువకుడు కొంగుల సాయిచరణ్ అనే వ్యక్తి నేతాజీ చౌక్ నుండి వినాయక చౌక్ వెళ్లే ప్రాంతంలో వాహనాన్ని నిర్లక్ష్యంగా రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ తో వాహనాన్ని నడుపుతూ ఉన్న క్రమంలో ఒక వృద్ధుడు కింద పడిపోయిన సందర్భంలో అదే దారి వెంట వెళ్తున్న వన్ టౌన్ పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ రుక్మారెడ్డి తనని ఎందుకు అంత నిర్లక్ష్యంగా వెళ్తున్నామని అడగగా, నీకెందుకు నన్ను నువ్వు ఎందుకు అడుగుతున్నావ్ అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన సందర్భంలో ఆ సంఘటనలో పోలీసు వ్యక్తి, ఆ యువకుని పై చేయి చేసుకున్న ఘటన సోషల్ మీడియా నందు వ్యాప్తి జరుగుతుంది, ఈ సంఘటనపై జిల్లా పోలీసు యంత్రాంగం విచారణ చేపట్టిందని బాధ్యులపై ఖచ్చితమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని, అందరి పట్ల ఒకే విధమైనటువంటి చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. విచారణ చేపట్టిన అనంతరం పోలీసు సిబ్బంది తప్పు చేసినట్లయితే శాఖా పరమైన చర్యలు తప్పవని అదేవిధంగా నిర్లక్ష్యంగా వాహనం నడిపిన లైసెన్సు లేనటువంటి యువకుని తప్పు తేలినట్లయితే అతనిపై చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.యువకుని పై ట్రిపుల్ రైడింగ్ మరియు రాష్ డ్రైవింగ్ కేసు నమోదు.

# దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

బోథ్ అక్టోబర్ 01,(నిజం చెపుతాం) బోథ్ మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు . బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు మరియు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ కేంద్రంలో జరిగిన దొంగతనాన్ని చేదించిన సూర్యాపేట పట్టణ పోలీసుల


అక్టోబర్ 1 నిజం చెపుతాం సూర్యాపేట ఇంట్లో పని చేసే పనిమనిషి దొంగతనానికి పాల్పడింది53 లక్షల విలువైన 43.6 తులాల బంగారము, రూ.1.75 లక్షల నగదు సీజ్ చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు.–నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లాసూర్యాపేట పట్టణం కృష్ణానగర్ కాలనీలో ఒక వృద్ధురాలు ఇంట్లో జరిగిన దొంగతనం కేసును సూర్యాపేట పట్టణ పోలీసులు, సి .సి . ఎస్ . పోలీసులు సంయుక్తంగా ఛేదించారు. కేసు వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు వెల్లడించారు.

నిందితుల వివరాలు :కరీమా బేగం వయసు 45 సంవత్సరాలు, కృష్ణా నగర్ కాలనీ, సూర్యాపేట పట్టణం

స్వాధీన వివరాలు

1. 40 తులాల బంగారు బిస్కెట్లు
2. 3.6 తులాల చంద్రహారం.
3. రూ.1.75 లక్షల నగదు.

కృష్ణానగర్ కాలనీలో వృద్ధురాలు ఒంటరిగా ఉంటున్నది, ఈమె కుమారులు ముగ్గురు హైద్రాబాద్ లో ఉంటారు, ఈ వృద్ధురాలికి సేవలు చేయడం కోసం వృద్ధురాలు కుమారులు పనిమనిషిని ఏర్పాటు చేశారు. నమ్మకంగా పనిచేస్తూ వృద్ధురాలి వద్ద తాళం చేతులు గమనించి ఆమె ఇంట్లో బీరువాలో ఉన్న 40 తులాల బంగారు బిస్కెట్లు, మూడున్నర తులాల బంగారు చంద్రహారం, నగదును అపహరించింది.వృద్ధురాలి కుమారులు ఇంట్లో బంగారం కనిపించకపోవడంతో సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు తేదీ 29/9/2025 రోజున ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై దొంగతనం కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు దర్యాప్తు చేయడం జరిగింది,



దర్యాప్తులో భాగంగా వృద్ధురాలి ఇంటి వద్ద అనుమానాస్పదంగా ఉన్న పనిమనిషి కరీమా బేగం, వయసు 45 సంవత్సరాలు, వృత్తి పని మనిషి, నాయకునిగూడెం గ్రామం. కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, ప్రస్తుత నివాసం కృష్ణా నగర్ కాలనీ, సూర్యాపేట పట్టణం మహిళలను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నది. ఆమె వద్ద నుండి 40 తులాల నాలుగు బంగారు బిస్కెట్లు మూడున్నర తులాల చంద్రహరం తాడు, 1.75 లక్షల రూపాయల నగదును సీజ్ చేసి ఈరోజు కోర్టుకు హాజరు పరచడం జరుగుతుంది. బంగారం విలువ 53 లక్షలు నగదు కలుపుకొని మొత్తం 55 లక్షల సొత్తును సూర్యాపేట పట్టణ పోలీసులు రికవరీ చేశారు. కోర్టుకు రిమాండ్ నిమిత్తం హాజరు పరచడం జరుగుతుంది.ఈ కేసులో బాగా పనిచేసిన సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్సై శివతేజ, ఎస్ఐ సురేష్, సూర్యాపేట పట్టణ పోలీసు సిబ్బందిని, సిసిఎస్ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించి రివార్డ్స్ అందించడం జరిగింది.

# బిఆర్ఎస్ క్షేత్రస్థాయి కార్యకర్తల సమావేశం

**- స్థానిక ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ లకు బుద్ధి చెపుతాం...లోలం శ్యామ్ సుందర్**



లోకేశ్వరం, అక్టోబర్ 01( నిజం చెపుతాం ) వచ్చే నెలలో జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ లకు బుద్ధి చెపుతాం అని బి ఆర్ ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సమితి సభ్యులు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు.నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో బుధవారం జరిగిన క్షేత్రస్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరై స్థానిక సంస్థ ఎన్నికల్లో అవలంబించాల్సిన వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరును ప్రజల వద్దకు వెళ్లేలా దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను చూపించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ముధోల్ సమన్వయ సమితి సభ్యులు లోలం శ్యాంసుందర్, కిరణ్ కొమ్రేవార్, విలాస్ గాదేవార్ కార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ లోకేశ్వరం మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, బాసర మండల కన్వీనర్ శ్యామ్, కుంటాల మండల కన్వీనర్ దత్తు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- కాంగ్రెస్ పార్టీ లో చేరిన కోటా**
**- కే గ్రామస్తులు పార్టీ లోకి ఆహ్వానించిన తుల అరుణ్**

నేరడిగొండ అక్టోబర్ 1(నిజం చెపుతాం) నేడు సోనాల మండల కేంద్రంలోని కోట–కో గ్రామం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామస్తులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని , కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువైతున్నాయని, రేషన్ కార్డులైతేనేమి, సన్నబియ్యం అయితే నేమి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత బస్సు, ఇలా ఎన్నో పథకాలు ప్రజల అభివృద్ధికి దోహదం చేస్తున్నాయని అందుకే పార్టీలోకి వచ్చామని తెలిపారు ఈ సందర్భంగా నాయకులు గజానంద్, రామేశ్వర్, నాగారావు, బాగోజి, కిషన్, రామ్ కిషన్, సందీప్, బాపురావు, దత్త, పాండురంగ, పార్టీలో చేరడం జరిగింది ఇట్టి



కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గాజుల పోతన, కసిరే పోతన్న, రామయ్ రాము, బత్తుల రమేష్, చెట్లపెల్లి అనిల్,విజయ్ భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పోశెట్టి, సోమన్న, సంతోష్, జ్ఞానేశ్వర్,తదితరులు పాల్గొన్నారు

# చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి"





అక్టోబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు" %–% జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్నిర్మల్ జిల్లా సాయుధ దళ కార్యాలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తికి ప్రతీకగా భావించే ఆయుధాలకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేసి, పోలీసు వాహనాలకు కూడా శుభపూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ పెట్రోల్ పంప్ వద్ద కూడా ఎస్పీ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ పంప్ ద్వారా 20 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం, అలాగే విజయదశమి బోనస్ను సిబ్బందికి స్వయంగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంలో ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా పోలీసులకూ, ప్రజలకూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమిని విజయాల పర్వదినంగా అభివర్ణిస్తూ, "శక్తికి ప్రతీక అయిన దుర్గామాత సమక్షంలో ఆయుధాలకు విశిష్టమైన శక్తి ఉంటుంది. ఈ పర్వదినం ప్రతి ఒక్కరికీ సుఖ సంతోషాలను కలిగించాలి" అని ఆకాంక్షించారుఅలాగే పోలీస్ శాఖలో ప్రతి అధికారి ప్రజా రక్షణలో అగ్రగామిగా ఉండి, శాఖ గౌరవాన్ని మరింత పెంచే విధంగా పనిచేయాలని సూచించారు. పండుగలను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా నవరాత్రుల అనంతరం జరిగే దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను కూడా శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు,సాయుధ దళ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కుమారి దుర్గామాత మండపాలను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 1( నిజం చెపుతాం) నెరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో నిర్వహించిన దుర్గాదేవి సేవ సమితి మరియు దుర్గామాత ఉత్సవ సమితి దుర్గా మండపాలను గ్రామస్తుల ఆహ్వానం మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అన్నదాన కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో నైవేద్యం సమర్పించి నగర భోజనాన్ని ప్రారంభించారు. అనంతరం మండప సభ్యులు ఎమ్మెల్యే కి సన్మానించారు. ఇందులో మాజీ సర్పంచ్ వొర్స సునీత–రాజు యాదవ్, ఎంపీటీసీ వొర్స సవిత –చంద్రశేఖర్ యాదవ్, నేరడిగొండ టిఆర్ఎస్ నాయకులు అల్లూరి శివారెడ్డి, దేవేందర్ రెడ్డి, దుర్గామాత కమిటీ చైర్మన్లు జి. సంతోష్, మండల ప్రవీణ్, దుర్గదేవి విగ్రహ దాతలు వొర్స ప్రవళిక–రాజు యాదవ్, దుర్కి రేణుక–సత్యనారాయణ గౌడ్, పి. బాపు, రెడ్ల. కమలాకర్ రెడ్డి, బొడ్డు అరుణ్ గౌడ్, బి. రవి గౌడ్,పుర్రె నితిన్, వొర్స. సాయి యాదవ్, పిట్ల. శ్రీనివాస్, ఎగ్గిడి నారాయణ,భూతి తులసిదాస్, దూర్కి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు





# దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.





అక్టోబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ పట్టణంలో దసరా ఉత్సవ ఏర్పాట్లను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ముందుగా బంగల్ పేట్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ ఏర్పాట్లను, దుర్గా నిమజ్జన శోభయాత్ర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్ , మేడిసెమ్మ రాజు, సత్యనారాయణ గౌడ్, తో పాటు పట్టణ అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కుంటాల తాజా మాజీ సర్పంచ్

నేరడిగొండ అక్టోబర్ 01(నిజం చెపుతా%శీ% నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎల్లుల అశోక్ మరియు వార్డు మెంబర్ లు చీటి లక్ష్మి, ఆడే వసంతరావు, రాథోడ్ జీవన్, రాథోడ్ కృష్ణ, అత్రం రఘునాథ్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో దాదాపు 70 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరిన వారికి ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కుంటాల తాజా మాజీ సర్పంచ్ ఎల్లుల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి నా కుంటాల గ్రామం లో పూరి గుడిసెల్లో ఉంటున్నటువంటి 28 కుటుంబలు అయితే అందులో 6 కుటుంబలకు మాత్రమే ఇండ్లు వచ్చాయని మిగతా 22 కుటుంబలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆడే గజేంద్రర్ ని కోరారు .కుంటాల గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న అని, అశోక్ తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లుల అశోక్ ని మరియు వార్డు మెంబర్లను సాధారణంగా స్వాగతం పలికారు ఇప్పటివరకు ఒక లెక్క, ఇక్కడి నుండి ఒకలెక్క అని కుంటాల గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని అన్నారు మీకు ఏ అవసరం ఉన్నా తనకు తెలుపాలని నేను ఎల్లవేళల మీకు అండగా ఉంటానని తెలిపారు చేరిన వారిలో జాదవ్ సుభాష్,కృష్ణ, పవర్



సందీప్, కిష్టయ్య, జింక నరేష్, రాథోడ్ ప్రకాష్, పోతన్న, బట్టు అనిల్, జింక రమణ, భూమేష్, పవలె గోవింద్, గొల్లపల్లి రాజేందర్, దావుల రవి, బోగి రాజేందర్, పి మహేష్, జింక మల్లేష్ తదితరులు చేరారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి,ఆత్మ డైరెక్టర్లు స్వామి,కుంట శంకర్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి , నాయకులు రమేష్, బనోత్ వసంత్ రావు,యండి సద్దాం, రఘునాథ్, పాల శంకర్,వసంత్ రావు,మరియు గుత్పలా గ్రామస్తులు బడే పోశెట్టి, బాడేపల్లి రవి, దావుల రవి, భోగి రాజేందర్, బాడేపల్లి చత్రపతి, పసుపుల మహేష్, తదితరులు పాల్గొన్నారులి

# అదనపు కలెక్టర్ ని కలిసిన నూతన డిప్యూటీ కలెక్టర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతానిర్మల్ జిల్లాకు ఇటీవల గ్రూప్-1 నియామకాలలో భాగంగా డిప్యూటీ కలెక్టర్‌గా నియమించబడిన ఇళ్ళందుల రాకేష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాకేష్ అదనపు కలెక్టర్‌కు పూలమొక్కను అందజేయగా, అదనపు కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన రాకేష్ ప్రజా సేవలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



# ఘనంగా ఎమ్మెల్యే రాజప్ప జన్మదిన వేడుకలు

కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం నిజం బ్యూరో( రామరాజు)అక్టోబర్ 1: పెద్దాపురం ఎమ్మెల్యే, మాజీ హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప జన్మదిన వేడుకలు బుధవారం సామర్లకోట రోడ్డులో ఉన్న జెడ్ బ్రిడ్జి దగ్గర రాజప్ప అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నక్కా రాజశేఖర్ హాజరై కేక్ కోశారు.

ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మృదుస్వభావి తొలినాళ్ల నుండి టీడీపీలో ఎంతో క్రమశిక్షణ గల నాయకుడిగా రాజప్ప పేరు తెచ్చుకున్నారన్నారు. అందువల్ల ఆయనకు వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికడమే కాక ఎంతో మంచితనంగా ఉన్నారన్నారు. రాజప్ప మాదిరిగానే ఇతరులు అతనిని ఆదర్శంగా తీసుకుని గుర్తింపు తెచ్చుకోవాలని రాజశేఖర్ అభిలాషించారు. కార్యకర్తలతో కలిసిపోయి వారి బాగోగులు పట్టించుకోవడం వల్లనే ఆయనకు పెద్దాపురం



నియోజక ప్రజలు మూడుసార్లు వరుసగా పట్టం కట్టారని రాజశేఖర్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాజప్ప అభిమానులు సున్నంబట్టి రాము, కె శ్రీనివాసరాజు, జి అనుదీప్ కృష్ణ, ఎన్ అవినాష్, పోలీస్ శ్రీను, హనుమంతు రాజు, చౌదరి, బంగారు రాజు, దివాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అక్కడ హాజరైన వారందరికీ కేకులు పంచి రాజప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదిమ కొలాం ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు

జన్నారం,అక్టోబర్ 01,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలోని కొత్తపేట (కొలాం గూడ) ఆదిమ కొలం గిరిజనులు దసరా పండుగకు ఒకరోజు ముందుగా ఇందూరు పోచమ్మ,ఆలయం వద్ద రకరకాల నైవేద్యాలు డప్పు వాయిద్యాలతో కొలంగూడ గిరిజన వాసులు ఇందూరు పోచమ్మకి దర్శనం చేసుకుని నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించారు.యావత్ భారత తెలంగాణ రాష్ట్రంలో ఆదిమ ఆదివాసీ కొలం సమాజ తరతరాల నుండి వచ్చినట్టు వంటి సంస్కృతి సంప్రదాయాలను ఏనాటికి మరువకూడదని అని గ్రామ పెద్దలు అన్నారు.పటేల్,దేవరీ,మహాజన్ పెద్దలతో అక్కలు,అమ్మలు,అన్నలు, చెల్లెలు,తమ్ముళ్ళుఈ కొత్తరోజుల నుండి సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు.దసరా పండుగ సందర్భంగా సమావేశం అయిన తెలంగాణ రాష్ట్ర కొలం సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రావు,తెలంగాణ రాష్ట్ర పివిటీజి ఐక్యవేదికలో కొలాం సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శులుగా ఉన్నారు .గ్రామ పెద్దలు కొడప ముత్తు పటేల్,దేవరీ కొడప చిన్న మాన్కు,మడవి జాడు,కోవా సోనేరావు,కొడప ఆనంద్ రావు,సిడం రామారావు టేకం రుక్మబాయి,కోవా మానికి బాయి,ఆత్రం నాగిబాయి గ్రామ కొలాంగూడ ఆదివాసులు అందరూ కలిసి అమ్మవారినీ పుణ్యక్షేత్ర పూజలు నిర్వహించారు.అనంతరం సదాపూర్వక వందనం రాం రాం తెలియజేశారు...



# పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా**

(రామచంద్రపురం )చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 1..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం పట్టణం 14వ వార్డులో బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. మంత్రి సుభాష్ తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపరెడ్డి బలరాం, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి శివ, గడి గోవిందు ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులకు వివరించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి,



ప్రజా సంక్షేమానికి ప్రత్యేకమైన ప్రణాళిక రచనతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారి రక్తదానం

అదిలాబాద్ అక్టోబర్ 01,(నిజం చెపుతాం) గత కొన్ని రోజులుగా రక్త హీనతతో బాధపడుతు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బేల మండలం పోనాల గ్రామానికి చెందిన సర్వర్ జాన్వీ కి ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని రిమ్స్ వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు.దీంతో వైద్యుల సూచన మేరకు వారు ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రుపేష్ రెడ్డి నీ సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ఆధ్వర్యంలో ఓ యువకుడు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారికి అవసరం రక్తం అడిగిన వెంటనే తాంసి మండలం బండల్ నాగపూర్ గ్రామానికి చెందిన కృష్ణఅనే వ్యక్తి ద్వారా బుధవారం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో రక్తదానం చేయించారు.దీంతో అత్యవసర సమయంలో స్పందించిన సామ రుపేష్ రెడ్డి తో పాటు



రక్తదానం చేసిన యువకుడికి కుటుంబ సభ్యులు సర్వర్ బలిరం కృతజ్ఞతలు తెలిపారు.ఆయన యువజన కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు రంజిత్ రెడ్డి ఉన్నారు.

# సూపర్ బజార్ ముగ్గురు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజంబ్యూరో( రామరాజు)అక్టోబర్ 1:-

కాకినాడ సూపర్ బజార్లో ఖాళీ అయిన ముగ్గురు డైరెక్టర్ పోస్టులకు ఎంపిక జరిగింది. కాకినాడ సూపర్ బజార్ కార్యాలయంలో ఈ కార్యక్రమం బుధవారం జరిగింది. మూడేళ్ల పాటు కాలవ్యవధిలో డైరెక్టర్లుగా ఏబీవీటీ నమశ్శివాయ, జి సుబ్రహ్మణ్యం చౌదరి, మల్లిపూడి శివరాం కృష్ణ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేయగా మల్లిపూడి సూపర్ బజార్ వైస్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు ఎస్ఆర్ఎంటి యాజమాన్యానికి, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు)లకు వారి పేరు నిలిపే విధంగా సంస్థను లాభాల బాటలో తీసుకొచ్చేందుకు పాలకవర్గం కృషి చేయాలని సూచించారు కాకినాడ నగర వినియోగదారుల అభిమానం చూరగొనేటట్లుగా అందరూ కలిసి పనిచేయాలని ఆదినారాయణ సూచించారు.

ఈ సమావేశంలో సీఈవో వి శివాజీ గణేష్, ఎన్నికల అధికారి ఆర్ఎస్ సుధాకర్ రావు, ఇంకా డైరెక్టర్లు మన్నే నాగేశ్వరరావు, ముమ్మిడి పవన్ కుమార్, డీవీడీ ప్రసాద్, బి బాలకృష్ణ, డివి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ భక్తులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఉపసర్పంచ్

నేరడిగొండ అక్టోబర్ 01(నిజం చెపుతాం) నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామంలో గల దుర్గాదేవి భక్తులకు ఉపవాసాలతో ఉన్న సందర్భంగా కుమారి తాజా మాజీ ఉపసర్పంచ్ గడ్డం నరేష్ రెడ్డి పండ్లు పంపిణీ చేశారు నరేష్ రెడ్డి సోదరుడు గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రుల్లో ఉపవాసా దీక్ష చేసి నియమనిష్ఠలతో పూజలు చేసిన స్వాములను అభినందించారు ఇందులో దుర్గామాత భక్తులు వొర్స రాజారాం, పిట్ల శీను,పుర్రె నితిన్, వొర్స నరేష్, ఆడెపు రాకేష్, వొర్స సాయి, బుస రాము, వొర్స శివ ప్రసాద్, ఆడెపు రిస్వీన్, ఓంకార్,వస్విక్, గడ్డం పోతారెడ్డి తదితరులు ఉన్నారు



# హసన్ బాదలో పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ సతీష్ రావు


- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 1..నిజం చెపుతాం న్యూస్ రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో బుధవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సీనియర్ టిడిపి నాయకుడు,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, వార్డు సభ్యుడు చోడిశెట్టి పాండురంగారావు తదితర కూటమి నాయకులు కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. జరిగింది.ఈ సందర్భంగా కూటమి నాయకులు గ్రామస్థులతో కలిసి ఆత్మ నిర్భల్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి,సచివాలయం, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరగబోయే ఎలక్షన్ల ను పగడ్బందీగా నిర్వహించాలి





అక్టోబర్ 1 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ల వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు శిక్షణా కార్యక్రమం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఆర్వోలకు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలకు తగిన విధులు, బాధ్యతలు ఎలా నిర్వహించాలి అనే అంశంపై విపులంగా అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ రోజు నిబంధనలు, ఎలక్షన్ మెటీరియల్ వినియోగం, ఎటువంటి లోపాలు లేకుండా విధులు గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపర్చడంలో ప్రతి అధికారికి పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సివైఎఫ్ యువజన మహెూత్సవాలు ప్రారంభం.

కినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)అక్టోబర్ 1:-మొదట ఆధ్యాత్మిక చింతనలో మనసును సంస్కరించగలిగితే మనిషి సంస్కారవంతుడవుతాడని సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బిహెచ్వి మూర్తిరాజు యువతకు ఉద్బోధించారు.బుధవారం కాకినాడ వివేకానంద పార్కులోని గోదావరి కళాక్షేత్రంలో సివైఎఫ్ ఇంటర్నేషనల్ 28వ యువజన మహెూత్సవాలను రక్షణ టీవీ సిఎండి జక్కుల బెనహర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మూర్తి రాజు మాట్లాడుతూ బాల్యదినం నుంచే భగవంతుడిని స్మరించాలని వారి హృదయాలలో అనవసరమైన అంశాలను తొలగించాలని భగవంతుడను స్మరిస్తూ జీవించాలని తెలిపారు. గిరిజన సాంప్రదాయ నృత్యం “దింస” డ్యాన్స్ అందరిని ఆకట్టుకుంది. లండన్ నుంచి వచ్చిన క్వీనీ విక్టోరియా ఆధ్యాత్మిక గానాలు యువతకు ఉత్తేజాన్ని అందించాయి.

# కోనసీమ అభివృద్ధి ప్రదాత జీఎంసీ బాలయోగి సేవలు అజరామరం

### -బాలయోగి జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన కొండబాబు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) అక్టోబర్1:-
సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన లోక్ సభ స్పీకర్గా ఎదిగిన బాలయోగి జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన బాలయోగి కోనసీమ ముద్దుబిడ్డగా చరిత్రలో నిలిచిపోయారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.బుధవారం స్వర్గీయ జీఎంసీ బాలయోగి 74వ జయంతి సందర్భంగా కాకినాడ జగన్నాధపురం యానం రోడ్ లో గల బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి అని, ఆంధ్ర రాష్ట్రం మరియు కోనసీమ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, బాలయోగి చేసిన సేవలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోనసీమ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి



ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పెంకె శ్రీనివాస్ బాబా, బొడ్డు దేవరాజు, తుమ్మల రమేష్, సీకోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ, అంబటి చిన్న, గౌరుసు వెంకట దుర్గారావు, పసగడుగుల శేషగిరిరావు, బూడి ప్రకాష్, మండపాక దుర్గాప్రసాద్, జాన్ వెస్లీ, తెప్పల రామలింగేశ్వర రావు, పిర్ల లక్ష్మీ ప్రసన్న, సయ్యద్ ఆలీ, పోలిపల్లి జగన్, చింతపల్లి తాతారావు, కోలా ఎల్లారావ్, ఇమాం సాహెబ్, బుజ్జి, పాలెపు రాజు, పాలపు నాగేశ్వరరావు, కొటికలపూడి శ్రీను, కర్రి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ పోస్టర్ విడుదల

ఆలేరు అక్టోబర్ 1 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభ పోస్టర్ను బుధవారం నాడు ఘనంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమాన్ని ఆలేరు కన్వీనర్ గుల్లపల్లి వెంకటేష్ అధ్యక్షతన,కో-కన్వీనర్ చిట్యాల శ్వేత ఆవిర్భావ సభ పోస్టర్ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో కేంద్ర బిజెపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గలపించారు.3 సార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఆర్ఎస్ఎస్ నాయకులు కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను అమలు చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పరిశ్రమలను నిర్వీర్యం చేయడం,అధిక సంపదను కొందరు పెద్ద వ్యాపారులకు సులభతరం చేయడం జరుగుతున్నదనిఎల్.ఐ.సి, ఎం.టి.పీ.సి.,రైల్వే,విమాన,పోర్ట్ వంటి ప్రభుత్వ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులు ఆహ్వానించడం జరుగుతున్నదని పేర్కొన్నారు.అదేవిధంగా బ్యాంకుల్లో లక్షల కోట్ల రుణాలను దోచిపెట్టిన ఆదాని,అంబానీలకు రుణమాఫీలు ఇచ్చారని,ఢిల్లీలో ఎర్రకోటను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పారని విమర్శించారు.కన్వీనర్ సుద్దాల నాగరాజు మాట్లాడుతూ 1992లో కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు ఆర్థిక విధానాలను అమల్లోకి తెచ్చి కొత్త ఉద్యోగాలకు అవకాశం ఇవ్వకుండా ఔట్సోర్సింగ్,కాంట్రాక్టు పద్ధతిలో నియామకాల విధానాన్ని ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు.ప్రస్తుతం 8 గంటల



పనిదినాన్ని 10%-%12 గంటలకు పెంచి కార్మికులకు అన్యాయం జరుగుతున్నట్లు పేర్కొన్నారు.అందువల్ల కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులరైజేషన్,కనీస వేతనం 26,000 రూపాయలు,కనీస వేతన చట్టం అమలు చేయాలని,అక్టోబర్ 12న జరగబోయే తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాస్వామిక కార్మిక సంఘం నాయకులు సుదాగాని శ్రీలత,రచ్చ రామ్ నర్సయ్య,దూడల సిద్దయ్య,దూడల శ్రీనివాస్,మొరిగాడి అశోక్,దూడల వీరస్వామి,మొరిగాడి ఉపేందర్,మొరిగాడిశ్రీను,ప్రభాకర్,లింగయ్య,యాదగిరి,నర్సయ్య,బిక్షపతి,సంతోష్,ఉప్పలయ్య,లక్ష్మణ్,షారజీపేట యూత్ సోదరులు పాల్గొన్నారు.

# నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెరువును సందర్శించిన స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్01,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని జానకమ్మ చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు పూర్తిగా నిండి అలుగు పోస్తున్నది.ఈ నేపథ్యంలో చెరువు కట్ట పైన ఉన్న పురాతన కట్ట మైసమ్మ,గుడి వరద తాకిడికి కూలిపోయింది.ఈ సందర్భంగా స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ జానకమ్మ చెరువును పరిశీలించి చెరువు యొక్క పటిష్టత గురించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రికా విలేఖరి చిలువేరు వీరేశం,బొమ్మనగోని రమేష్,గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.





# చల్లూరులో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

### -ఆర్ఎస్ఎస్ అంటే విజయం .. బింగి శ్రీనివాస్

రాజపేట,అక్టోబర్1(నిజంచెపుతాం) ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను రాజపేట మండలం చల్లూరు గ్రామంలో బుధవారం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించి. ఆర్ఎస్ఎస్ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా నాయకులు, తాజా మాజీ ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. పరమపూజనీయ డా.కేశవరావు బలిరామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్ని 1925 లో విజయదశమి రోజున స్థాపించారని సమరసత తో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమైన సంఘము, ఈ విజయదశమి కి 100 సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఉత్సవాలతో పాటు పాథాసంచాలన్ గ్రామానికి ఆదర్శంగా నిలిచిందని,దేశ రక్షణలో ఆర్ఎస్ఎస్ ముఖ్య పాత్ర పోసిస్తుందని అన్నారు. అనంతరం వక్త తమ్మలి విజయకాంత్,ఖండ



సహా కార్యవహాక సంఘము యొక్క విశేషాలు వివరించారు. కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ గణపురం నితిన్,భవదీయ గణపురం ప్రదీప్,సంఘ కార్యకర్తలు మహేశ్వం గణేష్, శ్రీకాంత్,బింగి శివగణేష్,మిట్టు,బిల్ల శశాంక్,రాజు,సందీప్, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజల్లో పాల్గొన్న చికోటి ప్రవీణ్.

తుర్కపల్లి, అక్టోబర్ 01(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహింపురం గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలోని అమ్మవారి పూజల్లో హిందూ ధర్మరక్ష ఫౌండర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ దుర్గామాత పూజలతో యువతలో భక్తి భావం పెంపొందుతుందని అన్నారు. ఇబ్రాహింపురం గ్రామానికి విచ్చేసిన చికోటి ప్రవీణ్ కు హనుమాన్ యూత్ సభ్యులుపటాకులు కాలుస్తూ,డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.పూజల అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షుడు బూర్గు ఉపేందర్ రెడ్డి(చిన్నప్పి),ఉపేందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి,మాటూరి భాను, మెండు శ్రీకాంత్ రెడ్డి, పాలకోలు మహేందర్ రెడ్డి,శివ యాదవ్,పల్లె వేణుగౌడ్,బత్తుల నరేష్,సత్యం గౌడ్,జంగ వాసుదేవ రెడ్డి,బన్నీ,భాను తదితరులు పాల్గొన్నారు.



# విజయదశమి పండుగ శుభాకాంక్షలు



### - డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి నేషనల్ హెడ్ ( హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్)

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)విజయదశమి పండుగ సందర్భంగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ (ప్రొఫెషనల్స్) వనపర్తి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.చెడుపై మంచి సాధించిన విజయంగా దసరాను జరుపుకుంటూ, ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి రోజున వనపర్తి జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణలో దసరాకు సాంస్కృతిక ప్రాధాన్యత ఉందని, విజయానికి చిహ్నంగా దీనిని జరుపుకుంటారని తెలిపారు.దుష్ట శక్తులను సంహరించి, ముల్లోకాలను రక్షించిన ఆ దుర్గాదేవి అనుగ్రహంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం విజయవంతం కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో విలసిల్లాలని ప్రార్థిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

పాలేరు, అక్టోబర్ 01 ( నిజం చెపుతాం న్యూస్) ది.01.10.2025 న పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో గరిక ఎల్లయ్య తో పాటు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, తమ్మినేని నవీన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మామిడి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు ముంద్రా నాగప్రసాద్, నాచేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు రేగళ్ల రవి, నాచేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ, సీనియర్ నాయకులు రాయల రాజేందర్, చెరుకూరి వీరయ్య, మందడి వెంకటేశ్వర్లు(చిన్నోడు), కొల్లు లక్ష్మయ్య, వై.సైదయ్య గార్లపాటి లక్ష్మీనారాయణ, గణపారపు నరసింహారావు, గట్టిగుండ్ల వెంకటేశ్వర్లు, వెంకన్న, ధరావత్ లచ్చిరాం, నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాథ్, కిసాన్ కాంగ్రెస్ నాయకులు చిలకల లింగయ్య, పాలేరు





నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టిగుండ్ల విజయ్, రాయబారపు అశోక్, బండి వెంకటేష్, గోపి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గోనె శ్రీకాంత్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్1 (నిజం చెబుతాం)చిల్కానగర్ ముదిరాజ్ సంఘ భవనంలో మాజీ అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కమిటీ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చిల్కానగర్ ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ పెద్దలు అంబటి జగదీష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు ముదిరాజ్, జిన్నా లక్ష్మి నారాయణ ముదిరాజ్, గోనె అంజయ్య ముదిరాజ్, దాసరి సిద్ధయ్య ముదిరాజ్, సమక్షంలో సంఘ సభ్యులు అందరూ కలసి నూతన అధ్యక్షుడిగా గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ చిల్కానగర్ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో చిల్కానగర్ ముదిరాజ్ సంఘం సీనియర్ సభ్యులు గ్రురాల భీమ్మయ్య



ముదిరాజ్, పిట్లల నరేష్ ముదిరాజ్, నక్కబొయిన కేశవులు ముదిరాజ్, పంగ సత్యనారాయణ ముదిరాజ్, గుర్రాల మల్లేష్ ముదిరాజ్, నలవేలి మహేందర్ ముదిరాజ్, కొంపల్లి రాజు ముదిరాజ్, తౌటి కృష్ణ ముదిరాజ్, కావాలి నర్సింహ్మ ముదిరాజ్, కొండ బాలేందర్ ముదిరాజ్, తెలంగాణ సంపత్ ముదిరాజ్, జిన్నా భిక్షపతి ముదిరాజ్, మారబోయిన భిక్షపతి ముదిరాజ్, గుర్రాల సత్యనారాయణ ముదిరాజ్, సిక్కరి కృష్ణ ముదిరాజ్, గుర్రాల స్వామి ముదిరాజ్, జిన్నా బాలకృష్ణ, చెక్క శ్రీను ముదిరాజ్, శ్రీరామ కిరణ్ ముదిరాజ్, నలవేలి చందశేఖర్ ముదిరాజ్, కొండ రాధకృష్ణ ముదిరాజ్, జిన్నా నర్సింహ్మ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, దండు యాదగిరి ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వృత్తి విద్యపై అవగాహన కార్యక్రమం

అడవిదేవులపల్లి:అక్టోబర్ 01(నిజం న్యూస్) బొత్తలపాలెం తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు దసరా సెలవుల సందర్భంగా అడవిదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృత్తి విద్యపై పది రోజుల పాంటు ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ ప్రతేక శిక్షణలో విద్యార్థులకు ప్రాథమిక చికిత్స అందించడంలో సూత్రాలు,ల్యాబ్ వినియోగం ఏ మందులు దేనికి ఇవ్వాలో అనే వాటి మీద పరిజ్ఞానం వంటివి పాఠశాల సెలవుల్లో నేర్పించడం జరిగిందని మండల వైద్యాధికారి ఎండి అజార్ అహ్మద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ శిక్షణ ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకొని, రోగులకు ఎలా సహాయం చేయాలో నేర్చుకోగలుగుతారు.ఆసుప్రతి సిబ్బంది వారిచే అందించబడిన ఈ శిక్షణ కార్యక్రమం,దసరా సెలవుల సంధ్బంగా మాత్రమే కాకుండా, ఇతర సెలవులలో కూడా నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బొత్తలపాలెం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పోల నరహరి,ఒకేషనల్ ట్రైనర్ పేరుపాక దుర్గ,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## దసరా పండగ శుభాకాంక్షలు



- ఆత్మకూరు మండల బిఆర్ఎస్వి కార్యదర్శి కూరేళ్ల మణికుమార్ ఆత్మకూర్(ఎం)

అక్టోబర్ 1(నిజం చెప్పుతాం) ఆత్మకూర్ మండలం ప్రజలకు బంధు మిత్రులకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు మండల బిఆర్ఎస్వి కార్యదర్శి కూరేళ్ల మణికుమార్ మాట్లాడుతూ విజయానికి సూచిక ఈ దసరా పండగ అని అన్నారు

## దసరా శుభాకాంక్షలు



బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధ్యక్షులు వాంకుడోతు విజయ%- రాజు నాయక్ దంపతులు
సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్01,(నిజం చెపుతాం):
మండల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకి దసరా సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వకుండోత్ విజయ %-% రాజు నాయక్.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ దసరా పండగ ప్రజలంతా ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలి



# ఏదో గుర్తుండిపోయే పనిచేయాలి.. ఆకర్షిస్తున్న "రాజాసాబ్" ట్రైలర్

రెబల్ స్టార్ ప్రభాస్, డైరెక్టర్ మారుతి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజాసాబ్" ట్రైలర్ వచ్చేసింది. ఫన్, ఫియర్ తో పాటు వింటేజ్ ప్రభాస్ ను అల్ట్రా స్టైలిష్ గా చూపించిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్ ను ఒక హిప్నాటిస్ట్ ఓ భారీ హవేలీలోకి తీసుకెళ్లడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అక్కడ అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటాయి. దానికి కారణం తాత (సంజయ్ దత్). సైకలాజికల్ గా అన్ని విద్యలు తెలిసి, ప్రేతాత్మలను నియంత్రిస్తూ బ్రెయిన్ తో గేమ్ ఆడుకునే ఆ తాత శక్తిని ఎదుర్కోవడం అసాధ్యం. అబీ దేఖ్ లీజీయే...' అంటూ ఆ దుష్టశక్తిని ఎదుర్కొనేందుకు రాజాసాబ్ గా ఓ విలాసవంతమైన భవంతిలోకి అడుగుపెడతాడు ప్రభాస్. రాజాసాబ్ లుక్ లో ప్రభాస్ మేకోవర్, స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్ వన్స్ మోర్ అనేలా ఉంది. హవేలీలో జరిగిన ప్రతి ఘటన ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా పిక్చరైజ్ చేశారు దర్శకుడు మారుతి.హారర్ ఎలిమెంట్స్ తోపాటు బ్యూటిఫుల్ హీరోయిన్స్ తో ప్రభాస్ చేసిన ఫన్, రొమాంటిక్ సీన్స్ మరో ఆకర్షణగా మారాయి. ముఖ్యంగా ఏదో గుర్తుండిపోయే పనిచేయాలి.. సంచలనమైపోవాలి.. ఏంట్రా ఇలాంటి పనిచేశాడని అందరూ షాకైపోవాలి' వంటి డైలాగులు ఆకర్షణీయంగా ఉన్నాయి



## లక్కీ చాన్స్

'లక్కీ భాస్కర్', 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి సూపర్‌హిట్ సినిమాలతో పాపులారిటీ సంపాదించుకుంది మీనాక్షి చౌదరి. దీంతో వరుస అవకాశాలతో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ఈ సంక్రాంతికి నవీన్ పొలిశెట్టితో కలిసి 'అనగనగా ఒక రాజు' సినిమాతో పలుకరించనుంది. నాగచైతన్య హీరోగా నటిస్తున్న ఆయన 24వ సినిమాలోనూ ఈ భామే హీరోయిన్. అయితే, మీనాక్షికి సంబంధించి ఓ ఆసక్తికర వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ టాలీవుడ్ క్రేజీ బ్యూటీ త్వరలో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.బాలీవుడ్ యాక్షన్ స్టార్ జాన్ అబ్రహం సరసన 'ఫోర్స్3' చిత్రంలో మీనాక్షి చౌదరి జత కట్టబోతోందట. భావ్ ధూలియా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే మీనాక్షి లుక్ టెస్ట్ పూర్తి కావటం, ఆమెను హీరోయిన్‌గా ఫైనల్ చేయడం చకచకా జరిగిపోయానని టాక్. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకోనున్న ఈ సినిమా కోసం మీనాక్షి ప్రత్యేకంగా శిక్షణ కూడా పొందనుందట.

## తిప్పుకు తిరిగే వయ్యారి..



తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. బై 7పీఎం, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సందీప్ అగరం, అశ్మితారెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకుడు. ఇప్పటికే ఈ మూవీ టీజర్, గ్లింప్స్, టైటిల్ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.నవంబర్ 7న సినిమా విడుదల కానున్న ఈ సినిమా నుంచి ప్రేమగీతం 'వయ్యారి వయ్యారి'ని విడుదల చేశారు. 'వయ్యారి వయ్యారి.. తిప్పుకు తిరిగే ఓ నారీ.. నీ వెనకే నా మనసే పడిపోయె జారి.. సింగారి సింగారి ఒంటరి మదిలోకే దూరి.. నా ప్రాణం మొత్తాన్ని చేశావే చోరీ..' అంటూ సాగుతోందీ పాట.సురేశ్ బొబ్బిలి సమకూర్చిన బాణీకి సనారే సాహిత్యం అందించగా యశ్వంత్ నాగ్, సింధూజ శ్రీనివాసన్ ఆలపించారు.

## 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' నుంచి 'వయ్యారి వయ్యారి..' సాంగ్

తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన చిత్రం 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. బై 7పీఎం, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సందీప్ అగరం, అశ్మితా రెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ చుట్టూ ఓ ప్రేమకథ, ఓ వింత సమస్య, దాన్నుంచి పుట్టే హాస్యం వంటి అంశాలతో ఈ సినిమా రూపుదిద్దుకుంది. నవంబర్ 7న సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చాలావరకు విడుదలైంది. టీజర్, గ్లింప్స్, టైటిల్ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'వయ్యారి వయ్యారి..' అనే లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ గీతానికి సనారే సాహిత్యం అందించగా.. యశ్వంత్ నాగ్, సింధూజ శ్రీనివాసన్ ఆలపించారు. ఈ పాటకు సురేశ్ బొబ్బిలి సమకూర్చిన బాణీ శ్రోతల్ని ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ లిరికల్ వీడియో చూస్తుంటే హీరోహీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, లవ్ ట్రాక్ సినిమాలో హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది.




## చిరంజీవి కౌబాయ్ మూవీ 'కొదమసింహం' రీ రిలీజ్..

మెగాస్టార్ చిరంజీవి కెరీర్ లో సక్సెస్, జానర్ పరంగా చూస్తే ఒక ప్రత్యేకమైనదిగా "కొదమసింహం" సినిమాను చెప్పుకోవచ్చు. చిరంజీవి నటించిన ఒకే ఒక కౌబాయ్ సినిమా ఇది. 1990, ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించిన "కొదమసింహం" సినిమాను రీ రిలీజ్ కు రెడీ చేస్తున్నారు చిత్ర నిర్మాతలు. నవంబర్ 21వ తేదీన ఈ చిత్రాన్ని 4కే కన్వర్షన్, 5.1 డిజిటల్ సౌండింగ్ తో సరికొత్తగా రీ రిలీజ్ చేయబోతున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా రమా ఫిలింస్ అధినేత కైకాల నాగేశ్వర రావు ఈ ప్రకటన చేశారు.మెగాస్టార్ చిరంజీవి కౌబాయ్ గా నటించి ప్రేక్షకుల్ని అలరించిన "కొదమసింహం"



సినిమాలో రాజ్ కోటి మ్యూజిక్, మోహన్ బాబు కామెడీ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. కె. మురళీమోహన రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాధ, సోనం, వాణీ విశ్వనాథ్ హీరోయిన్స్ గా నటించారు. "కొదమసింహం" ప్రేక్షకుల్ని మరోసారి ఎంటర్ టైన్ చేసేందుకు రాబోతోంది.



## శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్నా

ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పీవీసీయూ) నుంచి వచ్చిన తొలిచిత్రం 'హనుమాన్'. ఇది పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. దీంతో పీవీసీయూ రూపొందిస్తున్న తాజాచిత్రం 'మహాకాళి'పై అన్నివర్గాల ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఆర్‌కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై రివాజ్ రమేశ్ దుగ్గల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంత్‌వర్మ క్రియేటర్, షోరన్నర్‌గా వ్యవహరిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఫీమేల్ సూపర్ హీరో మూవీగా రూపొదుంతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటోంది. ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తి కాగా, డిసెంబర్ నాటికి మొత్తం షూటింగ్ ముగించేలా టీమ్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఛావా'లో ఔరంగజేబుగా ఆకట్టుకున్న బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా 'మహాకాళి'లో కీలక పాత్ర పోషిస్తున్నారు.